# నగరంలో చలువ పందిళ్లు ఏర్పాటు



2లో

చలువ పందిళ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
గురువారం | 10 ఏప్రిల్ 2025 పేజీలు 8

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** విద్యార్థులకు ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని లేకపోతే చర్యలు తప్పవని ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయ ప్రతాప్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన మంత్రాలయం మండలంలోని మాధవరం, రచ్చుమర్రి, మంత్రాలయం, చిలకలడోన గ్రామాల్లో సందర్శించారు. మాధవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సందర్శించి విద్యార్థులకు తయారు చేసిన భోజనాలను, వంట సరుకులను పరిశీలించారు. కోడిగుడ్లు విద్యార్థులకు సరఫరా చేయకపోవడంతో ఎక్కువగా ఉండడంతో ఎందుకు విద్యార్థులకుపంపిణీ చేయడం లేదని ప్రధానోపాధ్యాయులు ప్రశ్నించారు. వారి సమాధానం సరిగా లేకపోవడంతో వారికి, ఉపాధ్యాయునికి, ఇద్దరికి మెమోలు జారీ చేశారు. మాధవరం గ్రామంలో ఉన్న అంగన్‌వాడి సెంటర్లను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అంగన్వాడి సెంటర్-1 రికార్డులు సక్రమంగా లేకపోవడంతో అంగన్వాడి టీచర్ తులసికి సూపర్‌వైజర్ నాగలక్ష్మికి మెమోలు జారీ చేశారు. కోడిగుడ్డు సరఫరా చేసే ఏజెన్సీ చిన్న సైజులో ఉన్న వాటిని పంపిణీ చేస్తున్నారని,వాటిని తిరిగి ఇచ్చి ప్రభుత్వం అందించే మెనూ ప్రకారం, బరువు ప్రకారం సప్లై చేయాలన్నారు.

మిగతా 2లో

## భోజనంలో నాణ్యత లోపిస్తే

# చర్యలు తప్పవు

- నలుగురికి మెమోలు జారీ
- రేషన్ దుకాణాల్లో రశీదులు ఇవ్వాలి
- వంట ఏజెన్సీ పై ఫుడ్ కమీషన్ చైర్మెన్ ఆగ్రహం



వంట సరుకులను పరిశీలిస్తున్న ఫుడ్ కమీషన్ చైర్మన్

## వెట్ ల్యాండ్‌లను గుర్తించి

# నివేదిక అందజేయాలి

- కర్నూలు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



మాట్లాడుతున్న కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో గుర్తించిన వెట్ ల్యాండ్‌లపై నివేదిక అందచేయాలని జిల్లా కలెక్టర్‌పి.రంజిత్‌బాషా అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వెట్‌ల్యాండ్ రూల్స్ 2017 ప్రకారం జిల్లాలో వెట్ ల్యాండ్ సంరక్షణ, నిర్వహణ కోసం జిల్లా వెట్ ల్యాండ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నీరు నిల్వ ఉండే ప్రాంతాలు సహజమైన లేదా కృత్రిమ, శాశ్వతమైన లేదా తాత్కాలిక, స్థిరమైన లేదా ప్రవహించే, తాజా, సముద్ర నీటి ప్రాంతాలలో సహా, తక్కువ అలలతో లోతు ఆరు మీటర్లు గల నీటి సముదాయాలను వెట్ ల్యాండ్ కింద పరిగణించబడుతుందని తెలిపారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న వెట్‌ల్యాండ్ వివరాలను సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వం

మిగతా 2లో

### గోవిందపల్లి వైకాపా నేత హత్యాయత్నం కేసులో

# ఇద్దరు నిందితులు అరెస్ట్

- రెండు వేట కొడవళ్ళు, మోటార్ సైకిల్, సెల్ ఫోన్ స్వాధీనం



నిందితులను చూపిస్తు వివరాలను వెల్లడిస్తున్న నంద్యాల జిల్లా అధిరాజ్ సింగ్ రాణా

**ఆళ్లగడ్డ,మేజర్ న్యూస్:** ఆళ్లగడ్డ నియోజకవర్గంలోని సిరివెళ్ల మండలం గోవిందపల్లి గ్రామంలో ఈనెల 5న సిరివెళ్ల మండల వైకాపా కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి పై హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా ఎస్పీ ఆదిరాజ్ సింగ్ రాణా తెలిపారు.

మిగతా 2లో

## మహిమగల దేవుడు

# కోన వెంకటేశ్వరుడు



ఉత్సవాలకు సతి సమేతంగా ముస్తాబైన కోన వెంకటేశ్వరుడు

- కృష్ణదొడ్డి గ్రామంలో కోన వెంకటేశ్వరుడీ బ్రహ్మోత్సవాలు
- ఐదు రోజులపాటు వివిధ సేవలో కోన వేంకటేశ్వరుడు
- నేడు గరుడ సేవతో స్వామి వారి ఉత్సవాలు ప్రారంభం



అలంకరించిన స్వామి వారి ముఖద్వారం

2లో



రథోత్సవానికి ముస్తాబైన స్వామి వారి రాథోత్సవం

# నగరంలో చలువ పందిళ్లు ఏర్పాటు




చలువ పందిళ్లు ఏర్పాటు చేసిన దృశ్యం

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** రోజురోజుకు ఎండ తీవ్రత అధికమవడంతో అధికారులు నగరంలో పలుచోట్ల చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. నగరంలోని రాజ్‌విహార్, కలెక్టరేట్ వద్ద బస్టాప్, చౌరస్తాతో పాటు పలు ప్రాంతాల్లో చలువ పందిళ్లను ఏర్పాటు చేశారు. దీంతో నగర ప్రజలు ఎండ వేడిమి నుండి ఉపశమనం పొందుతున్నారు.

# వెట్ ల్యాండ్‌లను గుర్తించి నివేదిక అందజేయాలి

(మొదటి పేజి తరువాయి)

ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా వెట్ ల్యాండ్ కమిటీ సభ్యులు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ బి నవ్య, డిఎఫ్ఓ శ్యామల, ఇరిగేషన్ ఎస్ఈ ద్వారకనాథ్ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, అడిషనల్ మున్సిపల్ కమీషనర్ కృష్ణ, పొల్యూషన్ కంట్రోల్ ఈఈ కిషోర్‌రెడ్డి, జిల్లా టూరిజం అధికారి విజయ తదితరులు పాల్గొన్నారు. ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

# 18 మంది ఎస్ఐలకు స్థానచలనం

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు రేంజ్ లో వివిధ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న 18 మంది ఎస్ఐలకు స్థానచలనం కల్పించినట్లు బుధవారం కర్నూల్ రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు .బదిలీ అయిన ఎస్సైలు వెంటనే తమ కు కేటాయించిన పోలీస్ స్టేషన్లో విధులకు హాజరుకావాలని డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు బదిలీ అయినా ఎస్ఐలు కర్నూల్ వి ఆర్ లో పనిచేస్తున్న ఎం పరమేష్ నాయక్ ను సిబెలగల్ పిఎస్ కు, బెలగల్ పిఎస్ లో పనిచేస్తున్న తిమ్మారెడ్డిని కర్నూల్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్, నంద్యాల జిల్లా ముచ్చుమరి పిఎస్ లో పనిచేస్తున్న శరత్ కుమార్ రెడ్డిని నాగలాపురం పిఎస్ నాగలాపురం పీఎస్ ల పనిచేస్తున్న ఆశాలతను కర్నూల్ 3 టౌన్ పోలీస్ స్టేషన్, గూడూరు పిఎస్ లో పనిచేస్తున్న తిమ్మయ్యను ఇస్ వి పి ఎస్ కు పిఎస్ లో పనిచేస్తున్న నాగేంద్ర ను కర్నూలు మహిళా పోలీస్ స్టేషన్ కు పెద్ద కడుబూరు లో పనిచేస్తున్న నిరంజన్ రెడ్డి ని గూడూరుకు, సైబర్ సెల్లో పనిచేస్తున్న మధుసూదన్ రెడ్డిని ఎమ్మిగనూరు పిఎస్ కు, ఎమ్మిగనూరు యుపిఎస్ లో పనిచేస్తున్న డియర్ నాయక్ ను పెద్దకడబూరుకు, కర్నూల్ వి ఆర్ లో పనిచేస్తున్న ఎర్రిస్వామిని కోడుమూరు పిఎస్ కు, కోడుమూరు పిఎస్ లో పనిచేస్తున్న ఏపీ శ్రీనివాసులు ను కర్నూలు టూ టౌన్ కు, కర్నూల్ వి ఆర్ లో పనిచేస్తున్న డి కిరణ్ బాబు ను కర్నూల్ మహిళా పిఎస్ కు, కర్నూల్ వి ఆర్ లో పనిచేస్తున్న మల్లికార్జున ను, కర్నూల్ టూ టౌన్ కు, కర్నూలు విఆర్ఓ పనిచేస్తున్న ఎస్పీ మహబూబ్ బాషను కర్నూల్ పి సి ఆర్ కు మహిళా పిఎస్ లో పనిచేస్తున్న బీవి రామారావును కర్నూలు వన్ టౌన్ కు, కర్నూల్ మహిళా పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న నిర్మలాదేవిని కర్నూలు వన్ టౌన్ పేస్ కు కర్నూల్ టూ టౌన్ పిఎస్ లో పనిచేస్తున్న మోహన్ కిషోర్ రెడ్డిని కర్నూల్ పోర్ట్ టౌన్ కు కర్నూల్ ఫోటోలో పనిచేస్తున్న సమీర్ భాషను ఆదోని వన్ టౌన్ కు బదిలీ చేశారు.

# ప్రజలకు అందుబాటులో ఇసుక

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండల పరిధిలోనీ ఈర్లదిన్నె, మూడుమల, పల్దొడ్డి గ్రామాల వద్ద ప్రభుత్వ అధికారులు ఏర్పాటు చేసిన ఇసుక రీచ్ ల వద్ద ఇసుకను దంపు చేసే ప్రక్రియ ప్రారంభించారాని నేటి నుండి ప్రజలకు ఇసుక అందుబాటులో ఉంటుందని జిల్లామైనింగ్ అధికారి ప్రకటన ద్వారా తెలిపారు. ప్రభుత్వ నిబంధన మేరకు ఇసుకను ప్రజలు తీసుకోవచన్నారు. గత కొన్ని నెలలుగా ఇసుక నిలువలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్న సంగతి తెలిసిందే నేటినుండి ఇసుకను ప్రజలకు అందుబాటులో ఉంటుందని జిల్లా మైనింగ్ అధికారి తెలిపారు.

# పల్లెల అభివృద్ధి..రాష్ట్రాభివృద్ధికి మూలం

**ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి**

**డోన్, మేజర్‌న్యూస్‌:** దేశం, రాష్ట్రం అభివృద్ధి పథంలో నడవాలన్నా అది ఒక్క పల్లెల అభివృద్ధితోనే సాధ్యపడుతుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. తెలుగుదేశం పార్టీ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న పల్లె వెలుగు...స్వర్ణ గ్రామం కార్యక్రమంలో భాగంగా బుధవారం మండల పరిధిలోని తిరునాంపల్లె గ్రామంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి పల్లె నిద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కోట్ల గ్రామ ప్రజలతో మమేకమై వారి నుండి సమస్యలను, గ్రామంలో నెలకొన్న సమస్యలను నేరుగా తెలుసుకొని, వాటి పరిష్కారానికై సంబంధిత అధికారులతో చర్చించి పరిష్కరించడం జరిగింది. అదేవిధంగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ఎమ్మెల్యే కోట్ల ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భోజనంలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవు

(మొదటి పేజి తరువాయి)

అలాగే కోడిగుడ్లు ఏజెన్సీ కాంట్రాక్టర్ ఫోన్ చేసి సైజులో గుడ్లు ఉన్నాయని, వాటిని పంపిణీ చేయరాదన్నారు. మెనూ ప్రకారం లేకపోతే ఏజెన్సీలు రద్దు చేస్తామన్నారు. మంత్రాలయం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించే మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ఉద్యోగం లేకపోయిన పర్వాలేదు. నైపుణ్యం కలిగి మిగతా రంగాల్లో కూడ రాణించవచ్చున్నారు. ప్రతి విద్యార్థి కూడ క్రమశిక్షణ కలిగి చదువుకోవాలన్నారు. పాఠశాలలో భోజనాలు ఏలా పెడతారని అడిగి తెలుసుకున్నారు. చిలకలడోన గ్రామంలోని ప్రజలతో ఆయన మాట్లాడారు. రేషన్ సరుకులు సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. తూకాలు సక్రమంగా వేయకుండా చక్కెరను ఎక్కువ ధరకు అమ్ముతుంటే తమకు వీడియోలు తీసి వాట్సాప్ ద్వారా కంప్లైంట్ చేసిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రతి కిందిస్థాయి ఉద్యోగం నుంచి పై స్థాయి వరకు బాధ్యతాయుతంగా విధులు



రికార్డులను పరిశీలిస్తున్న ఛైర్మన్

నిర్వహించే విద్యార్థులకు ప్రజలకు సేవలు అందించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారి రాజా రఘువీర్, పీడి నిర్మల డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి, సీడీపీఓ నరసమ్మ, తహశీల్దార్ రవి, ఎస్.ఐ విజయ్ కుమార్, సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రసాద్, శాంతి, ప్రధానోపాధ్యాయులు, అంపయ్య, బోజరాజు, తదితరులు పాల్గొన్నారు.

# మహిమగల దేవుడు కోన వెంకటేశ్వరుడు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలం కృష్ణదొడ్డి గ్రామ కొండా పై వెలసిన శ్రీ కోన వెంకటేశ్వ రుడు నిత్యం పూజలు అందుకుంటు మహిమగల దేవుడిగా విరాజిల్లుతున్న కోన వెంకటేశ్వరుడి బ్రహ్మోత్సవాలు నిర్వహించడానికి ఆలయ ధర్మ కర్తలు గ్రామస్తులు పెద్ద ఎత్తున అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు.

**ఐదు రోజులపాటు ఉత్సవాలు :** స్వస్తిశ్రీ శ్రీ విశ్వ వాసు నమ సంవత్సర చైత్ర శుద్ధ త్రయోదశిలు మొదలగు 10వ తేదీ గురువారం స్వామి వారికి గరుడోత్సవం, 11న శుక్రవారం స్వామివారి కళ్యాణోత్సవం, ఆదేరోజు రాత్రి ప్రభోత్సవం,12న మహాపట్టాభిషేకం, పూర్ణహుతి, రథంగాహెూమం,గణపతి పూజ,13తేదీన తెల్లవారుజామున మహా రాథోత్సవం నిర్వహించనున్నారు, ఆదేరోజు పరువేట,గజ వాహనం సేవ,14న వాసంతోత్సవం, చక్రస్నానం,15వ తేది మంగళవారం పాల పండ్ల ఎద్దులబండలాగుడు పోటీలు,నిర్వహిస్తారు.

**స్వామి వారి బ్రహ్మోత్సవాలకు వేలాదిగా భక్తులు :** స్వామి వారి బ్రహ్మోత్సవాలను తిలకించేందుకు జిల్లా నుండే కాదు ఇతర ఇతర జిల్లాల ప్రజలు భక్తులు వేలాదిగా పాల్గొన్ని తలనీలాలు సమర్పించి దర్శిచుకుని మొక్కులు తీర్చుకుంటారు.

**అన్నదాన కార్యక్రమం :** స్వామి వారి ఉత్సవాలకు వచ్చే భక్తులకు, ప్రజలకు,ఆలయ నిర్వాహకులు అన్నదానం నిర్వహిస్తామని తెలిపారు.

**ఆలయ చరిత్ర :**

కొండాపై వెలసిన కోన వెంకటేశ్వరుడు స్వామి వారి ఆలయానికి ఒక్క చరిత్ర ప్రచారం లో ఉంది. కోడుమూరు కొండపై వెలసిన కొందరాయుని కొండా పై వున్న శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహాని తెలంగాణ ప్రాంతానికి చెందిన కొందరు అపహరించి సంచిలో తీసుకెళ్తుండగా గ్రామానికి చేరుకునే సమయానికి చీకటి పడడంతో ఎవరికీ అనుమానం రాకుండా కొండపై విశ్రామించా రు. తెల్లారి ఉదయం విగ్రహాని తీసుకులెందుకు ప్రయత్నించగా విగ్రహం బరువు పెరిగి లేపలేకపోవడంతో స్వామి వారి విగ్రహానికి అక్కడే కొండపై ఉంచి వెళ్లిపోయారని, అక్కడికి వచ్చిన గర్రెల కాపరులు స్వామి వారి విగ్రహాని గుర్తించి గ్రామస్థులకు సమాచారం అందించగా గ్రామస్థులు గొర్రెల కాపరుల సాయంతో కొండపై స్వామివారిని ప్రతిష్టించి గుడి నిర్మించి పూజలు చేయడం ప్రారంభించారాని గ్రామస్థుల ప్రచారంలో ఉంది.

# గోవిందపల్లి వైకాపా నేత హత్యాయత్నం కేసులో ఇద్దరు నిందితులు అరెస్ట్

(మొదటి పేజి తరువాయి)

బుధవారం పట్టణంలోని డీఎస్పీ కార్యాలయంలో జిల్లా ఎస్పీ అధి రాజ్ సింగ్ రాణా ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ తో కలిసి విలే కరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితులను విలేకరుల ఎదుట ప్రదర్శించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 5న గోవిందపల్లి గ్రామంలో వైకాపా నాయకుడు ఇందూరు ప్రతాప్‌రెడ్డి గుడికి వెళ్లి పూజ చేస్తుండగా నిందితులు గోవిందపల్లికి చెందిన గంగదాసరి వెంకట రవిచంద్ర రెడ్డి, సంజామల మండలం పేరు సోముల గ్రామానికి చెందిన సంధ్య పోగుల పకీరయ్యలు వేట కోడవలతో దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడ్డారన్నారు. దీంతో గాయపడిన ఇందూరి ప్రతాప్ రెడ్డి ని నంద్యాల ఆసుపత్రికి అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం హైదరాబాద్ కి తరలించడం జరిగిందన్నారు. ప్రస్తుతము ఇందూరి ప్రతాప్ రెడ్డి కోలుకుంటున్నారన్నారు. నిందితుల ఆచూకీ కోసం ఆళ్లగడ్డ డి.ఎస్.పి బృందం గాలించి బుధవారం ఉదయం కానాలమెట్ట వద్ద అదుపులోకి తీసుకోవడం జరిగిందన్నారు.ఇద్దరు నిందితులతోపాటు మరో ముగ్గురు సహాయ సహకారాలు అందించినట్లు తమ దర్యాప్తులో తేలిందన్నారు. వారిని కూడా త్వరలోనే అదుపులోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సంఘటనకు సంబంధించి ఇద్దరు నిందితులనుంచి ఒక మోటార్ సైకిల్, రెండు వేట కొడవళ్ళు, ఒక సెల్ ఫోను స్వాధీనం చేసుకున్నామన్నారు. గతంలో 2017 సంవత్సరంలో ఇందూరి ప్రతాపరెడ్డి అన్న ఇందూరి ప్రభాకర్ రెడ్డి మరియు వారి బంధువు శ్రీనివాస్ రెడ్డిలను చంపిన కేసులో గంగా దాసరి వెంకట రవి చంద్రారెడ్డి నిందితుడు అన్నారు. అప్పటినుంచి నేటి వరకు ఇందూరి ప్రతాప్ రెడ్డికి, రవిచంద్ర రెడ్డికి మధ్య భేదాభిప్రాయాలు ఉన్నాయన్నారు. 2020 సంవత్సరంలో రవిచంద్రరెడ్డిపై పీడియాక్టు పెట్టికడప సెంట్రల్‌జైలుకుతరలించినామన్నారు.గ్రామ ఆధిపత్యము కోసమేఈహత్యాయత్నానికిపాల్పడినట్టుతెలుస్తుందన్నారు. గ్రామంలో పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లాలో సమస్యలు పెద్దవి కాకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.యువత ముఖ్యంగాబెట్టింగ్‌వ్యవహారాలజోలికి వెళ్ళవద్దని.. జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. గోవిందపల్లి కేసును చాకచక్యంగా ఛేదించినఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్,సిరివెళ్ల సిఐ వంశీధర్, ఎస్ఐపీరయ్యమరియు సిబ్బందిని జిల్లాఎస్పీ అభినందించారు.

# జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**నంద్యాల నూనెపపల్లె, మేజర్‌న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో ఉన్న నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా నంద్యాలలో ఏప్రిల్ 10వ తేదీ స్థానిక బొమ్మలసత్రం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందని ఏపీ న్యాయ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. ఈసందర్భంగా పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాబ్‌మేళాకు సంబంధించిన పోస్టర్‌ను జిల్లా స్కిల్ డెవలెప్‌మెంట్ అధికారి శ్రీకాంత్‌రెడ్డి, కమిషనర్ నిరంజన్‌రెడ్డి, ఎంఈ గుర్రప్ప, కో ఆర్డినేటర్ బాలవీరభద్రారెడ్డితో కలిసి మంత్రి పోస్టర్లను ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గం, చుట్టుపక్కల ప్రాంతాల నిరుద్యోగ యువతీ యువకులకు నిర్వహించిన జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోవాలన్నారు. 14 కంపెనీలు జాబ్‌మేళాలో పాల్గొనబోతున్నాయని 600కు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. నిరుద్యోగులు నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని ప్రతి నెల జాబ్‌మేళాను నిర్వహించడం జరుగుతుందన్నారు. 20లక్షల ఉద్యోగాలు ఐదు సంవత్సరాలలో ఇవ్వాలనేది తెలుగుదేశం పార్టీ ఆశయమన్నారు. ఈఆశయానికి అనుగుణంగా మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ఖచ్చితంగా సాధిస్తామని ప్రతి నిరుద్యోగికి ఉద్యోగ అవకాశం కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు.




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి ఫరూక్

# శ్రీ వీర హనుమాన్ శోభయాత్రను జయప్రదం చేయండి



మాట్లాడుతున్న విహెచ్‌పి నాయకులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఈ నెల 12న జరుగనున్న శ్రీ వీరహనుమాన్ జయంతి శోభయాత్రను జయప్రదం చేయాలని జిల్లా విశ్వహిందూ పరిషత్ నాయకులు ప్రతాపరెడ్డి, మద్దిలేటిలు తెలిపారు. బుధవారం నగరంలోని వినాయక ఘాట్ దగ్గర ఉన్న శ్రీ వినాయక దేవాలయంలోని సమావేశ భవనంలో భజరంగదళ్ ఆద్వర్యంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ హనుమంతుడు ధైర్యం, శక్తి సామర్థ్యాలకు ప్రత్యేకమన్నారు. శ్రీ వీరహనుమాన్ తన అనంత బాల పరాక్రమాలతో అధర్మపరుడైన రావణ సంహారంలో రామకార్యం సులభతరం చేశాడన్నారు. వీర హనుమాన్ శక్తి యుక్తులను కీర్తించడం ఎవరి తరం కాదన్నారు. అలాంటి వీరుడైన శ్రీ వీర హనుమాన్ విజయ శోభయాత్రను నగర ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పాతబస్తీలోని శ్రీ లలితా పీఠం జమ్మిచెట్టు నుండి ఈ విజయ శోభయాత్ర మొదలుపెట్టి చిత్తారి వీధి వన్‌టౌన్ కూడలి, పూలబజార్, పాత బస్టాండ్, అంబేద్కర్ కూడలి, కోట్ల కూడలి,, గోశాల మీదుగా స్వామి వివేకానంద సర్కిల్, రాజ్ విహార్, గౌరీగోపాల్ హాస్పిటల్ మీదుగా శ్రీ ఓం సాయి శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవాలయం బుధవార పేట వరకు కొనసాగుతుందన్నారు. ఈ యాత్ర ప్రారంభోత్సవానికి మంత్రి టీజీ భరత్ హాజరవుతారని అలాగే ఎంపి బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు పాల్గొంటారన్నారు.

# గ్రామాల్లో త్రాగునీటి సమస్యలను పరిష్కరించండి

## – ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు కృషి చేయండి – ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని ఆయా గ్రామాల్లో త్రాగునీటి సమస్యలు లేకుండా పరిష్కరించే విధంగా అధికారులు పని చేయాలని ఎంపీపీ బుడ్డారెడ్డి యశశ్విని పేర్కొన్నారు. బుధవారం మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల స్థాయి అధికారులతో పాటు ఎంపీపీలు, సర్పంచులు పాల్గొన్నారు. అధికారులు వారి వారి నివేదికలను సమర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్క అధికారి ప్రజలకు అందుబాటులో ఉంటూ విధులు నిర్వహించాలని అన్నారు. ప్రకృతి విపత్తులతో నెలకొనే సమస్యలపై అధికారులు అప్రమత్తమవ్వాలని తెలిపారు. గ్రామాల్లో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని డ్రైనేజీలను శుభ్రపరుస్తూ ప్రజా సేవకు అంకితం కావాలని తెలిపారు. ఉదయం ప్రారంభం కావాల్సిన మండల సర్వసభ్య సమావేశం మధ్యాహ్నానికి వాయిదా పడి ఎట్టకేలకు మధ్యాహ్నం నిర్వహించారు. ఈ సమావేశం నామమాత్రంగా జరిగినట్లు తెలుస్తుంది. మండల ప్రత్యేక అధికారి మురళీకృష్ణ పాల్గొన్నారు. అధికారులకు సూచనలు, సలహాలు చేశారు. విద్యుత్ ఏఈ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సబ్సీడితో అందిస్తున్న సూర్య ఘర్ పథకాన్ని ప్రజల్లోకి చేరవేస్తూ సద్వినియోగం చేసుకునేలా అధికారులు, ప్రజా ప్రతినిధులు ప్రజలను చైతన్యపరచాలని తెలిపారు. ఇంటి పైకప్పుపై ఏర్పాటు చేసుకునే సూర్య ఘర్ ద్వారా కలిగే లాభాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మహమ్మద్ దౌలా, ఆయా శాఖల అధికారులు, పాల్గొన్నారు.

# జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ పై ప్రత్యేక దృష్టి

## – ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణపై ప్రత్యేక దృష్టి సారించి నేర నియంత్రణే లక్ష్యంగా విజిబుల్ పోలీసింగ్, గస్తీ నిర్వహణకు నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ గస్తీ, నైట్ బీట్‌లలో తిరిగే పోలీసు అధికారులు, సిబ్బందికి సలహాలు సూచనలు ఇచ్చారు. రాత్రి వేళల్లో అనవసరంగా తిరిగే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. సిబ్బంది వారి స్టేషన్ పరిధిలోని నేర చరిత్ర గలవారు, అనుమానితులపై నిఘా ఉంచాలని అన్నారు. నైట్ బీట్‌లలో సిబ్బంది ప్రతి ఒక్కరు లాఠీలు కలిగి ఉండాలని తెలిపారు. సబ్ డివిజన్‌లలో సంబంధిత అధికారులతో పాటు ఒక డిఎస్పీ స్థాయి అధికారి రాత్రి గస్తీని పర్యవేక్షిస్తారని తెలిపారు. ప్రజల కోసం నంద్యాల పోలీసులు ఉన్నారనే భద్రతా భావాన్ని పెంపొందించేందుకు కృషి చేయాలని తెలిపారు. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు, గొడవలు జరుగకుండా, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తెలిపారు. జిల్లాలోని రద్దీ, ముఖ్యమైన, సమస్యాత్మక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘా ఏర్పాటు చేయాలని తెలిపారు. జిల్లాలో పలు ప్రాంతాల్లో పోలీసులు తనిఖీలు నిర్వహించారు.


తనిఖీలు చేపడుతున్న పోలీసులు

# చిన్నారులకు నృత్య పోటీలు



**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** శ్రీరామ నవమి పండుగ పురస్కరించుకుని మండలంలోని తూడిచెర్ల గ్రామంలో చిన్నారులకు నృత్య ప్రదర్శన పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచు బాలమద్దిలేటి, బొంతల పద్మనాభయ్య అండ్ బ్రదర్స్, తదితరులు హాజరయ్యారు. సీనియర్స్ విభాగంలో కొట్టం సుమతీ మొదటి బహుమతి రూ. 3 వేలు అలాగే జూనియర్స్ విభాగంలో మినిగ వైష్ణవి మొదటి బహుమతి రూ. 2 వేలు గెలుచుకున్నారు. తలారి శివ శంకర్, ఎన్.వెంకట నాయుడు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు చిన్నారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నల్లబోతుల రాముడు, దేవస్థానం చైర్మెన్ వెంకట రమణయ్య శెట్టి, సత్యానారాయణ శెట్టి, జ్యోతి, రామాలక కమిటీ పెద్దలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ మట్టి తవ్వకాలపై లోకాయుక్తలో ఫిర్యాదు



లోకాయుక్త ముందు ఫిర్యాదును చూపిస్తున్న వైసీపీ నాయకులు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలో జరుగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై గోపవరం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పుల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో లోకాయుక్తలో మానవ హక్కుల కమీషన్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బుధవారం పుల్లయ్య మాట్లాడుతూ కొద్ది రోజులుగా అక్రమ మట్టి తవ్వకాలు, గోపవరం గ్రామంలో విచ్చలవిడిగా బెల్ట్ షాపుల నిర్వహణ జరుగుతుందని ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రజల తరపున ప్రజా నాయకుడిగా ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.

# 30 వరకు ఆస్తి పన్నుపై 5 శాతం రాయితీ



**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** ఆస్తి పన్నుపై 5శాతం రాయితీ ఈ నెల 30వ తేదీ వరకు మాత్రమేనని నగరపాలక కమీషనర్ రవీంద్రబాబు అన్నారు. బుధవారం ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ నగరంలో పన్నుదారుల సౌలభ్యం కోసం ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలను చెల్లించేందుకు వివిధ ప్రాంతాలు కల్లూరు 85వ సచివాలయం, జెఎన్ఆర్ నగర్ 62వ సచివాలయం, బాలాజీనగర్ 104 సచివాలయంలో మూడు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 2025-26వ ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఆస్తి పన్ను ఏకమొత్తం చెల్లింపులపై 5 శాతం రాయితీ వర్తిస్తున్నందున పన్నుదారుల రద్దీ పెరిగిందన్నారు. సచివాలయాలు, ఆన్‌లైన్, మీసేవ కేంద్రాలు, పురమిత్ర యాప్, వాట్సప్ నెం : 9552300009ల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని పేర్కొన్నారు. కావున పన్నుదారులు తమ ఆస్తిపన్నుపై వచ్చే 5 శాతం రాయితీని పొంది నగర అభివృద్ధికి తోడ్పడాలన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ :** ఉపాధి పనులను కూలీలందరు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ శ్రీనివాసులు సూచించారు. బుధవారం మండల పరిధిలోని శకునాల, గుమితం తాండ గ్రామశివారులలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి అక్కడ కల్పిస్తున్న మౌలిక వసతులపై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఉపాధి హామీ పనులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ఎండలు పెరిగిపోవడంతో ఉదయం సమయంలోనే పనులు పూర్తి చేసుకుని ఇంటికి చేరుకోవాలని సూచించారు. వడదెబ్బ తగలకుండ పనులు ముందే ముగించాలన్నారు. పని ప్రదేశాలలో తాగునీరు తప్పకుండ తీసుకెళ్లాలని అలాగే సరైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ సిబ్బంది, కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# భవనాలను అప్పగించకండి



మాట్లాడుతున్న రంగప్ప

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్ న్యూస్ :** ఫర్‌మెన్ డిగ్రీ కళాశాల భవ నాలను ఉర్దూ య ూ ని వ ర్సి టీ కి అప్పగించవద్దని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం నగరంలోని ఎస్ ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్య దర్శులు అబ్దుల్లా, రంగప్పలు మీడియాతో మాట్లాడారు. క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలో ఉన్న ఫర్‌మెన్ డిగ్రీ కళాశాలలో నూతనంగా రూసా కింద నిర్మించిన భవనాలను తాత్కాలికంగా ఉర్దూ యూనివర్సిటీకీ అప్పగించాలన్న రాష్ట్ర ఉన్నత విద్యాశాఖాధికారుల నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. గతంలో అనేకసార్లు ఉన్నత విద్యామండలి చైర్మన్‌కు వినతులను సమర్పించినా ఫలితం మాత్రం శూన్యంగా ఉందన్నారు. అదేవిధంగా ఉర్దూ యూనివర్సిటీకి అధిక నిధులను కేటాయించి భవనాలను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ–ఆటో ఢీ

## – ఒకరు మృతి–ఐదు మందికి గాయాలు

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** కల్లూరు మండలం పెద్దపాడు గ్రామానికి చెందిన కూలీ పనుల కోసం ఆటోలో తెలంగాణకు వెళ్లి వస్తుండగా పంచలింగాల వద్ద లారీ ఢీకొనడంతో ఒకరు మృతి చెందగా ఐదు మందికి గాయాలైనట్లు తాలుక పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బుధవారం ఉదయం పెద్దపాడు గ్రామానికి చెందిన స్వర్ణ, మహేశ్వరి, మద్దిలేటి, బేబీ, మహబూబ్ బాషా, మాదవి,నవీన్‌లు తెలంగాణలోని మానవపాడుకు ఏపి 39కెటి 2216 నవీన్ ఆటోలో వ్యవసాయ పనుల కోసం వెళ్లి తిరిగి వస్తుండగా హైదరాబాద్ వైపు నుండి ఏపి 02టిఏ 6633నంబరు గల లారీ పంచలింగాల చెక్‌పోస్టు వద్ద ఢీకొనడంతో ఐదు మందికి గాయాలు కాగా మాధవి(35)అనే మహిళ అక్కడికక్కడే మృతిచెందగా గాయపడిన వారిని కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మాధవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురికి తరలించారు. గాయపడిన వారు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మాదవి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తాలుక పోలీసులు తెలిపారు.



దెబ్బతిన్న ఆటో


గాయపడిన పెద్దపాడు గ్రామస్తులు

సూర్య www.suryaa.com



## వైభవంగా శ్రీఅంకాలమ్మ పరమేశ్వరీ విగ్రహ ప్రతిష్ఠ



**ప్యాపిలి, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని పోతుదొడ్డి గ్రామంలో శ్రీ అంకాలమ్మ పరమేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నట్లు గ్రామపెద్దలు, గ్రామస్తులు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, గ్రామస్తులు మాట్లాడుతూ మూడు రోజుల పాటుగా సాగిన అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పండితులు రవిస్వామి ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించి, బుధవారం అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## నౌకార మహా మంత్ర జపంలో జైన్ భక్తులు



నౌకార మహామంత్రాన్ని పఠిస్తున్న మహిళలు



నౌకార మహా మంత్రం భక్తితో పఠిస్తున్న మత గురువులు

**కర్నూలు కల్చరల్, మేజర్‌న్యూస్ :** నగరంలోని జైన్ టెంపుల్‌లో జైన్ కితాంబర మూర్తి పూజా సంగ్ ఆద్వర్యంలో బుధవారం నౌకార మహా మంత్ర జపం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సుమారు 800మందికిపైగా భక్తులు, మహిళలు పాల్గొన్నారు. జై మతంలో నౌకార మహా మంత్ర జపం ఎంతో ప్రాముఖ్యమైందని ఆలయ పెద్దలు జైన్ తున్న తెలిపారు. ఇందులో నమో యంతానం, నమో సిద్ధానం, నమో ఆయుర్వాణం, నమో ఉబ్బ ఛాయనం, నమో లోయి వంటి వాటితో జపం చేయడం వల్ల విశ్వంలో ఉండే సాధు పెద్దలకు, గురువులకు, దేవదేవతలకు, పశుపక్షాదులకు, జంతువులకు పూజించి, గౌరవించి ఆచరించినంత గొప్ప సంప్రదాయంగా భావిస్తామని వారన్నారు. అలాగే గురువారం ఉదయం ఆలయంలో మహావిగ్జన్మ కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవునికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని వారు తెలిపారు. అనంతరం భక్తులందరితో ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ పెద్దలు తెలిపారు.

## ఓటర్ల సమస్యలను పరిష్కరిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కమీషనర్ రవీంద్రబాబు

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** రాజకీయ పార్టీల ప్రతినిధులు తెలిపే ఓటర్ల సమస్యలను పరిష్కరిస్తామని కర్నూలు నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కమీషనర్ యస్ రవీంద్ర బాబు అన్నారు. బుధవారం నగరపాలక కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత నెల సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గత నెల సమావేశంలో ఆయా రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రస్తావించిన సమస్యల పురోగతిని సమావేశంలో ఆర్‌ఓ వివరించారు. వెంకటరమణ ఓటర్లు కిడ్స్ వరల్డ్ సమీపంలోని పోలింగ్ బూత్‌లో ఉన్నట్లు, ఇందిరమ్మ కాలనీలో పోలింగ్ కేంద్రం లేదంటూ గత నెల సమావేశంలో ప్రస్తావించారని చెప్పారు. దీనిపై తగు చర్యలు చేపట్టామని అలాగే జొహరాపురం ఇందిరమ్మ కాలనీలో 969మంది ఓటర్లు ఉన్నట్లు గుర్తించామని కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు సమయంలో వారి కోసం అక్కడ ఒక పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామన్నారు. వెంకటరమణ కాలనీ ఓటర్లకు పోలింగ్ కేంద్రం మార్పునకు దరఖాస్తులు ఇచ్చామని తద్వారా వారికి సమీప పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేసేందుకు అవకాశం కల్పిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ ఆర్‌ఓ వెంకటలక్ష్మి, డిప్యూటీ తహశీల్దార్ ధనుంజయ, సూపరింటెండెంట్ సుబ్బన్న, సీనియర్ అసిస్టెంట్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## వాము ధర క్వింటం రూ.23,350లు

**కర్నూలు టౌన్, మేజర్‌న్యూస్ :** కర్నూలులోని వ్యవసాయ మార్కెట్ యార్డుకు వచ్చిన పంట ఉత్పత్తుల ధరలు ఆశాజనకంగా ఉన్నాయి. వాము క్వింటం ధర రూ.23,350లు పలికింది. ఎండు మిర్చి క్వింటం ధర రూ.11,555లు వచ్చింది. ఆముదాలు క్వింటం ధర రూ.6,079లు కాగా, వేరుశనగ క్వింటం ధర రూ.6,500లు, కందులు క్వింటం రూ.7,056లు, శనగలు క్వింటం రూ.5,629లు, మిర్చి తాజా రకం క్వింటం ధర రూ.8,639లు పలికింది. రైతులు ఎంతో కష్టపడి పండించిన పంట ఉత్పత్తులకు రాష్ట్ర ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పిస్తుంది.

# కార్యకర్తకు అండగా ఉంటా : ఎమ్మెల్యే జయ సూర్య

### రూ.36 కోట్లతో అలగనూరు రిజర్వాయర్ పనులు




కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయసూర్య

**పాములపాడు మేజర్ న్యూస్ :** పార్టీ కోసం కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని నందికొట్కూరు శాసన సభ్యులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు బుధవారం పాముల పాడులో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకులు నారా లోకేష్ జిల్లా నాయకుల ఆదేశాలతో కార్యకర్తల సమావేశం నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారు గ్రామాల అభివృద్ధిలో ప్రతి కార్యకర్త భాగ స్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలే కాకుండా 2029 లో జరిగే ఎన్నికలకు కూడా ఇప్పటినుండే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని అన్నారు 2014 ఎన్నికల్లో స్థానికునికి ఒక అవకాశం ఇవ్వాలని మీరు ఇచ్చిన ఈ అవకాశాన్ని నమ్మకాన్ని వమ్ము కానివ్వనని ఎన్ని పనులు ఉన్న ప్రజా సేవలోనే ఉంటా అని ఏ ఎమ్మెల్యే ఇవ్వని రీతిలో సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేద ప్రజలకు సహాయం అందిందని గుర్తు చేశారు ప్రతి 60 ఓటర్లకు సంబంధించి బూతుల వారీగా ఆడ మగ ఇద్దరినీ కె ఎస్ ఎస్ లను నియమించాలని నెల రోజుల్లో ప్రక్రియ పూర్తి చేయాలని కార్యకర్తలను కోరారు వేసవిలో దృష్టిలో ఉంచుకొని నీటి ఎదదడి లేకుండా చూడాలని ఆర్డబ్ల్యూఎస్ అధి కారులను ఆదేశించినట్లు తెలిపారు గత ప్రభుత్వంలో మరమ్మత్తు లు చేయలేక వదిలేసిన అలగనూరు రిజర్వాయర్‌ను 36 కోట్లతో అలగనూరు మరమ్మత్తులకు సంబంధించిన పనులు మొదలు పెడు తున్నట్లు తెలిపారు ప్రజల అవసరాల దృష్టిలో ఉంచు కొని కొంత మంది అధికారులను మండలంలో మార్పులు చేపడుతు న్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీంద్రా రెడ్డి, క్లస్టర్ ఇంచార్జి హరినాథ్ రెడ్డి, నబి రసూల్, ఉస్మాన్ భాష, లక్ష్మీ కాంత్ రెడ్డి, రఘురామి రెడ్డి,హరిప్రసాద్, మల్లికార్జున, సర్పం చ్ మల్లేశ్వర్ రెడ్డి, జలాల్ సాహెబ్,తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ శోభయాత్రను శాంతియుతంగా జరుపుకోండి

### సమీక్ష సమావేశంలోఆదోని సబ్ కలెక్టర్,పత్తికొండ డిఎస్పీ



సమావేశంలో మాట్లాడుతున్న ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**హొళగుంద,మేజర్‌న్యూస్ :** ఈ నెల 12వ తేది శనివారం రోజున జరిగే వీర హనుమాన్ జయంతి సందర్బంగా నిర్వహించే శోభయాత్ర కార్యక్రమాన్ని యువత,భక్తులు కలిసి కట్టుగా శాంతియుతంగా విజయవంతంగా నిర్వహించుకోవాలని ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,పత్తికొండ డిఎస్పీ బావిగడ్డ వెంకటరామయ్య తెలియజేశారు. బుధవారం హొళగుంద పోలీసు స్టేషన్ ఆవరణంలో ఫీస్,సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశానికి అన్ని మతాలకు చెందిన ప్రజలు హజరైయ్యారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు గత 2022 వ సంవత్సరంలో హనుమాన్ శోభయాత్రలో జరిగిన ఘటనను గుర్తు చేస్తూ ఆ ఘటన పునావృతం కాకుండా ఈ సారీ ప్రశాంతంగా శాసంతియుతంగా జరుపుకోవాలని నిర్వహకులకు, గ్రామ పెద్దలకు తెలియజేశారు.శోభయాత్రలో ఉద్దేశపుర్వకంగా ఆక తాయిలు అల్లర్లు సృష్టించడం వాటిని సోషియల్ మిడియాలో పబ్లీష్ చెయడం లాంటివి చేస్తే చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. గొడవలకు తావిస్తే నష్టపోయేది మీరేనన్నారు.గతంలో జరిగిన ఘటన మళ్లీ పునావృతం అయితే గ్రామాన్ని సమస్యత్మాక గ్రామంగా మిగిలి పోతుందని అప్పు డు ఒక్క పండుగ కాదు ప్రతి పండగను నిర్వహించ డానికి ఆష్కారం ఉండదని యువకులు,ప్రజలు,భక్తులు గ్రహించి హనుమాన్ శోభ యాత్రను భక్తిభావంతో శాంతియుతంగా జరుపుకోవా లన్నారు. కార్యక్రమాన్ని మండల స్థాయి రెవిన్యూ,పోలీసు ఇతర శాఖాధికారు లతో పాటు గ్రామ పెద్దలు బాధ్యతను వహించాలన్నారు. 2004లో ఆలూరు సర్కిల్ ఇన్స్‌ఫేక్టర్‌గా పని చేసి ప్రస్తుతం పత్తికొండ డిఎస్పీగా వచ్చిన బావిగడ్డ వెంకటరామయ్యకు పలువురు శాల్వలను వేసి పూలమాలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలూరు సిఐ రవిశంకర్‌రెడ్డి,ఇన్‌చార్జీ తహశీల్దార్ నీజాముద్దీన్,ఎంపిడిఒ విజయ లలిత,ఎస్ఐ దిలీప్‌కుమార్,గ్రామ కార్యదర్శి రాజశేఖర్,గ్రామ పెద్దలు, యువకులు వివిధ పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

## నేటి నుంచి వేణుగోపాలస్వామి ఆశ్రమ వార్షికోత్సవ వేడుకలు



అవధూత వెంకటసుబ్బారెడి స్వామి (ఫైల్)

**ఉయ్యాలవాడ, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఉయ్యా లవాడ కుందూ నది తీరాన వెలిసిన శ్రీ వేణుగోపాల స్వామి ఆశ్రమ 31వ వార్షికోత్సవ వేడుకలు నేటి నుంచి శనివారం వరకు నిర్వహిస్తున్నారు. శనివారం రోజు పూర్ణాహుతి కార్యక్ర మంతో ఈ వేడుకలు ముగు స్తాయి. ఉదయం 9 గంటల కు ధార్మిక ఉపన్యా సాలు, 11 గంటలకు గీతా జ్ఞాన యజ్ఞం, సా యంత్రం 5 గంటలకు ధార్మిక ఉపన్యాసాలు, భజనలు ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఉత్సవాల్లో పాల్గొనె టానికి చిన్మయ మిషన్ చిత్తూరు జిల్లా నుంచి శ్రీ కృష్ణా నందస్వామి వారు, శ్రేయానంద సరస్వతీ మాతాజీ, తుల్లూరు ఆశ్రమం నుంచి స్కంధ దేవానందస్వామి వారు, భాగ్యనగరం నుంచి శిల్పా మాతాజీలు భక్తులను ఉద్దేశించి ధార్మిక ప్రవచనాలు ఇస్తారని ఆశ్రమ నిర్వాహకులు తెలిపారు.

## జిల్లాకి మరో 31కొత్త ఆధార్ సెంటర్లు

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాకు మరో 31కొత్త ఆధార్ సెంటర్లు కేటాయించినట్లు జడ్‌పి సిఈఓ జి నాసరరెడ్డి తెలిపారు. జిల్లాలో మొత్తం 29మండలాల్లో 672సచివాలయాలు ఉన్నాయని వాటిలో గతంలో 134సచివాలయాల్లో ఆధార్‌సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ప్రస్తుతం గ్రామ, వార్డు సచివాలయ వారు మరో 31కొత్త ఆధార్ కిట్స్‌ను కర్నూలు జిల్లాకి కేటాయించినట్లు పేర్కొన్నారు. మొత్తం 165 సచివాలయాల్లో అందుబాటులో ఉంటూ ప్రజల ప్రగతికి వేగవంతం చేయుటకు ఉపయోగపడునని చెప్పారు. సచివాలయాల్లో ఆధార్ సేవలు 0-6సం॥ల పిల్లల ఎన్రోల్‌మెంట్, మ్యాన్డేటరి బయోమెట్రిక్ అప్‌డేట్ (5-7),(7-15) ఇయర్స్, డెమోగ్రాఫిక్ అప్‌డేట్ తదితర సేవలు అందుబాటులో ఉంటాయన్నారు.

## గ్రామాలు అభివృద్ధి చేయడమే లక్ష్యం

### – ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** గ్రామీణ, పట్టణ ప్రాంతాల అభివృద్ధి తో పాటు సంక్షేమ కార్యక్రమాలు చేయడమే టిడిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ అన్నారు. బుధవారం గుడిసె గుప్పరాళ్ల గ్రామంలో స్థానిక టిడిపి నాయకుడు సోమశేఖర్ గౌడ్ ఇంట్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారిగా అమలు చేస్తుం దన్నారు. రద్దయిన కార్పొరేషన్ రుణాలను పునఃప్రారంభిం చడం జరిగిందన్నారు. తుగ్గలి మండలంలో ఇప్పటికే దాదాపు రూ.10కోట్లతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు, నాయకులు రాంపల్లి తిరుపాల్ నాయుడు, కొత్తూరు చక్రపాణి, శ్రీనివాస్‌గౌడ్, మారెళ్ల వెంకటరాముడు, శభాష్‌పురం మోహన్, సుధాకర్ గౌడ్, పెద్దయ్య, హనుమంతుగౌడ్, తదితరులున్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్

## 10వ తరగతి మూల్యాంకనం పూర్తి

**కర్నూలు ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలకు సంబంధించి అన్ని సబ్జెక్టుల మూల్యాంకనం బుధవారం పూర్తయిందని డిఈఓ యస్ శ్యామ్యూల్‌పాల్ తెలిపారు. జిల్లాకు మొత్తం 192725 పేపర్లు రాగ 7రోజుల పాటు మూల్యాంకనం జరిగిందన్నారు. మూల్యాంకన కేంద్రమైన క్రీడో పాఠశాలలో ఎటువంటి అసౌకర్యాలు లేకుండ ప్రశాంత వాతావరణంలో మూల్యాంకనం నిర్వహించడమైందన్నారు. ఓపెన్ ఇంటర్మీడియట్ మూల్యాంకనానికి ఆరురోజుల్లో 100శాతం పూర్తయిందన్నారు. ఓపెన్ ఇంటర్మీడియట్ 16220పేపర్లు వచ్చాయన్నారు. స్పాట్ వ్యాలుయేషన్‌లో పరీక్షల విభాగం అసిస్టెంట్ కమీషనర్ చంద్రభూషణ్, ఏసిఓలు ఓంకార్ యాదవ్, మల్లికార్జున శెట్టి, దుల్సాహెబ్, యం భీమన్న, డి సజీర్ అహ్మద్, శివశంకర్‌రెడ్డి, గిడ్డమ్మ, పార్థసారథి, విజయమ్మలు అన్ని విభాగాలను పర్యవేక్షించారు. సమన్వయంతో సమిష్టిగా మూల్యాంకనం పూర్తి చేయడానికి ప్రతిఒక్కరు సహకరించాలని డిఈఓ తెలిపారు.

## కమ్యూనిటీ హాల్ నుండి సచివాలయాలను తరలించాలి




**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ప్రజలకు ఉపయోగపడే కమ్యూనిటీ హాల్ నుండి సచివాలయాలను తరలించాలని కెవిపిఎస్ నగర సహాయ కార్యదర్శి ఎంసి ఆనంద్ అన్నారు. బుధవారం కెవిపిఎస్ అధ్యక్ష, కార్యదర్శులు ఆంజనేయులు, సురేష్‌ల ఆధ్వర్యంలో సచివాలయాల వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్లూరు అర్బన్ పరిధిలోని 32వ వార్డు ముజఫర్‌నగర్‌లోని నందూరి ప్రసాదరావు మెమోరియల్ కమ్యూనిటీ హాల్ నుండి సచివాలయాలను తరలించాలన్నారు. శుభకార్యాలు జరుపుకోవడానికి కమ్యూనిటీ హాల్ తక్కువ ధరకు ఉపయోగకరంగా ఉండేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సచివాలయాలను కమ్యూనిటీ హాల్ నుండి ఇతర ప్రాంతానికి తరలించాలన్నారు. అనంతరం సచివాలయ అడ్మిన్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, బీసన్న, శ్రావణ్ కుమార్, రాజు, రవి, పెద్ద మాదన్న, అయ్యస్వామి, చిట్టిబాబు తదితరులున్నారు.

## అదుపు తప్పిన ప్రైవేట్ బస్సు

### - మద్యం మత్తులో డ్రైవర్...




**హోలహర్వి,మేజర్ న్యూస్ :** హోలహర్వి మండల పరిధిలోని క్షేత్ర గుడి సమీ పంలో బళ్లారి నుండి ఎమ్మిగనూరు కు వస్తున్న ఎస్ ఎం ఎస్ ప్రైవేట్ ట్రావెల్ బస్సు డ్రైవర్ షబ్బీర్ భాష మద్యం మత్తులో ఉండడంతో బస్సు రోడ్డు పక్కనున్న కంపచెట్లలోకి దూ సుకెళ్లింది. దీంతో బస్సులో ప్రయాణి కులు భయభ్రాంతులకు గురి అయ్యా రు. బస్సు కంప చెట్లలో ఇరుక్కుపోవడంతో బస్సు ఆగిపోయింది. ప్రయాణికులు సురక్షితంగా బయటకి వచ్చారు హోలహర్వి ఎస్సై చంద్ర కేసు నమోదు చేసుకొని డ్రైవర్ కు డ్రంక్ అండ్ డ్రైవర్ పరీక్షలు నిర్వహించగా డ్రైవర్ మద్యం మత్తులో ఉన్నారని తెలిపారు.డ్రైవర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాఘవేంద్రుని సన్నిధిలో ఫుడ్ కమీషన్ ఛైర్మెన్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయం రాఘవేంద్రస్వామి దర్శనార్థమై ఫుడ్ కమీషన్ ఛైర్మన్ విజయప్రతాప్‌రెడ్డి విచ్చేశారు. బుధవారం ఆయనకు మఠం అధికారులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి పూలమాలలతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన గ్రామ దేవత మంచాలమ్మ దేవిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం రాఘవేంద్రస్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈయన వెంట డిస్ట్రిక్ట్ సివిల్ సప్లై అధికారి రాజా రఘువీర్, పీడి నిర్మల డిప్యూటీ డిఈఓ వెంకటరమణారెడ్డి, సీడీపీఓ నరసమ్మ, తహశీల్దార్ రవి, ఎస్.ఐ విజయ్ కుమార్, సూపర్‌వైజర్ నాగలక్ష్మి, ప్రిన్సిపాల్ ప్రసాద్, శాంతి, ప్రధానోపాధ్యాయులు, అంపయ్య, బోజరాజులు ఉన్నారు.




# తనిఖీలు నిర్వహించిన ఫుడ్ కమీషన్ ఛైర్మెన్

### - బనగానపల్లెలో కె.జి.బి.వి గర్ల్స్ హాస్టల్ తనిఖీ

**బనగానపల్లెరూరల్,న్యూస్:** ఎపీ స్టేట్ ఫుడ్ కమిషన్ ఛైర్మెన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి బుధవారంనాడు బనగానపల్లెలోని కెజిబివి మరియు బాలికల వసతి గృహం నందు తనీఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న భోజన సౌకర్యాలను కిచెన్ రూమును ఏఏ పదార్థలను ఎంత మోతాదులో వాడుతున్నారన్న వాటిపై అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎపీ ఫుడ్ కమీషన్ విద్యార్థుల కోసం వారికి నాణ్యమైన భోజనాన్ని అందించడం కోసం ప్రభుత్వం కోట్ల రూపాయలు అందజేస్తుందని అలాగే సివిల్ సప్లై , ఐసిడిఎస్ ద్వారా కూడా నాణ్యమైన పౌష్టికాహారం అందించడానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడైనా సరైన పద్ధతిలో విద్యార్థులకు భోజనం అందించికపోతే ఎపీ ఫుడ్ కమిషన్ వాట్సప్ ద్వార ఫిర్యాదు చేయవచ్చునని అలాంటి వారిపై సుమోటోగా కేసు నమోదు చేసి వారి మీద చర్యలు తీసుకోవడం జరుగుతుందని బనగానపల్లె పట్టణంలో పరిశీలించగా విద్యార్థులకు మంచి భోజన వసతులు కల్పిస్తున్నారని చిన్నచిన్న తప్పిదాలపై వారు అవగాహన కల్పించారు. నేడు యనకండ్ల గ్రామంలో రెండు అంగన్‌వాడి కేంద్రాలు, ఎంఎల్‌ఎస్ పాయింట్ బనగానపల్లెలో చౌక దుకాణం తనిఖీ , ఎన్.డి.యు వాహనం ద్వార రేషన్ పంపిణీని వారు తనిఖీ చేయనున్నారు. సమాచారం ఇచ్చి తనిఖీలు చేస్తే ఎలా ఎపీ స్టేట్ ఫుడ్ కమీషనర్ ఛైర్మెన్ చిత్తా విజయ ప్రతాప్ రెడ్డి బుధవారంనాడు బనగానపల్లెలో కెజిబివి బాలికల వసతి గృహంలో తనిఖీలను నిర్వహించారు. అయితే వారు తనిఖీలకు వస్తున్న విషయం ముందుగానే అందరికి తెలిసిపోయింది. వారి షెడ్యూలు కూడా సోషల్ మీడియాలో హల్‌చల్ చేసింది. ముందుగానే సమాచారం అందించి తనిఖీలకు వెలితే తమ పిల్లలకు నాణ్యమైన భోజనం అందుతుందో లేదో ఎలా తెలుస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న చిత్తా విజయ్ ప్రతాప్ రెడ్డి

# ఆపద సమయంలో సిఎంఆర్‌ఎఫ్ ఆర్థిక భరోసా



చెక్కులు అందుకున్న లబ్దిదారులతో ఎమ్మెల్యే కోట్ల

**డోన్, మేజర్‌న్యూస్:** ఆపద సమయంలో ముఖ్యమంత్రి సహాయ నిధి ప్రజలకు ఆర్థిక భరోసా కల్పిస్తుందని డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.43,41,356ల చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే కోట్ల అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ 2024 అక్టోబర్ 16వ తేది నుండి 2025 మార్చి 15వ తేది వరకు నిర్వహించిన ప్రత్యేక సహాయ కార్యక్రమంలో 75 మంది లబ్దిదారులకు మొత్తం రూ.1,11,28,338లు మంజూరైయ్యాయన్నారు. అందులో 69 మందికి వైద్య ఖర్చుల రీయింబర్స్‌మెంట్, మిగిలిన 6 మందికి లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్‌ఓసి) ద్వారా నేరుగా ఆసుపత్రుల ద్వారా వైద్య సహాయం అందిండబడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాదర్బార్ నిర్వహించిన మంత్రి ఫరూక్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :**న ంద్యాల తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో ప్రజా సమస్యల పరిష్కారానికై ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్, టీడీపీ నంద్యాల అబ్జర్వర్ పోతురాజు రవికుమార్‌లు. ఈసందర్భంగా ఫరూక్, పోతురాజు రవికుమార్‌లు మాట్లాడుతూ వ్యక్తిత, సామాజిక అంశాలపై అర్జీలను ప్రజల నుంచి స్వయంగా స్వీకరించారని, ప్రతి ఒక్కరి సమస్యలను సావధానంగా విని వెంటనే అధికారులకు ఫోన్ ద్వారా తెలిపి సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. ప్రతి బుధవారం ఒక మండల కేంద్రంలో జరిగే ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని ఆయా మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాని తెలిపారు. వైసీపీ ఐదేళ్ళ పాలనలో ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసిందన్నారు. అనంతరం ముఖ్య నాయకులతో, వార్డు ఇన్‌చార్జిలతో నంద్యాల టీడీపీ అబ్జర్వర్ పోతురాజు రవికుమార్ సమావేశమయ్యారు. ఈసందర్భంగా నంద్యాల టీడీపీ అబ్జర్వర్ రవికుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుటుంబ సాధికార సారధులు తెలుగుదేశం పార్టీలో ప్రతి ఒక్కరు సభ్యులుగానే ఉండాలన్నారు. క్లస్టర్, యూనిట్ బూత్, కమిటీల్లో ఏదో ఒక దానికి కన్వీనర్‌గా ఉండాలని తెలిపారు. పురుషులతో పాటు మహిళలు సమానంగా నాయకత్వం పెరగాలని చంద్రబాబు నాయుడు సూచించినట్లు తెలిపారు. సారథుల బాబోగులను సభ్యులు పట్టించుకోవాలన్నారు.




ప్రజా సమస్యలను వింటున్న మంత్రి ఫరూక్

# గుర్తు తెలియని వ్యక్తులు వస్తే సమాచారం ఇవ్వండి

### - దొంగసామానులు కొంటే కేసులు తప్పవు
### - ఆత్మకూరు పట్టణ సిఐ రాము

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** పాతసామానులు అమ్మేందుకు గుర్తు తెలియని వ్యక్తులు ఎవరైనా వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సిఐ రాము పాత సామాను వ్యాపారులకు సూచించారు. బుధవారం పోలీసు ఉన్నతాధి కారుల ఆదేశాల మేరకు స్థానిక పోలీసు స్టేషన్‌లో పాతసామానులు అమ్మేవారు, పాతసామానులు కొనే వ్యాపారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ పాతసామానులు అమ్మేందుకు గుజిరి షాపు వద్దకు వస్తే ముందుగా విచారించి అనుమానం వస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. దొంగవస్తువులు కొనకూడదని, అలాంటి వస్తువులు కొంటే చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. ముందుస్తు చర్యల్లో భాగంగా బైండోవర్ కేసులు నమోదు చేస్తున్నామన్నారు. అలాగే పట్టణ పరిధిలో ఎవరైతే పాతసామాన్లు ఏరుకుంటు దొంగవస్తువులు, రైతుల పొలాల వద్ద మోటర్లు పగలగొట్టి దొంగతనం చేసి అమ్మేందుకు షాపుకు వస్తే వారిని గుర్తించి సమాచారం ఇవ్వాలని, అలాంటి వారిపై కేసు నమోదు చేసి బైండోవర్ కేసు నమోదు చేసి స్థానిక తహశీల్దార్ ఎదుట హాజరు పరచడం జరుగుతుందన్నారు. పాతసామాను ఏరుకునే వారికి కూడా కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింద న్నారు. ప్రతి ఒక్కరు పోలీసలకు సహకరించి సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు.



పాతసామాను వ్యాపార స్తులకు కౌన్సిలింగ్ ఇస్తున్న సిఐ రాము

సూర్య

www.suryaa.com

గురువారం | 10 ఏప్రిల్ 2025

# మెడికల్ షాప్‌లలో మత్తు మందుల విక్రయం

**-ఈగల్ తనిఖీల్లో వెలుగులోకి**

**-ఔషధాల దుర్వినియోగంపై ఈగల్ టీమ్, డ్రగ్ ఇన్స్పెక్టర్ తనిఖీలు**

**నంద్యాల టౌన్,మేజర్ న్యూస్:**జిల్లాలో మత్తు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. వైద్యుల సిఫార్సు లేకుండా మత్తు కలిగించే ఔషధాల విక్రయాలు విచ్చలవిడిగా జరుగుతున్నట్లు ఈగల్ అధికారుల తనిఖీల్లో బయటపడింది. నంద్యాల పట్టణంలోని మెడికల్ షాప్‌లు మెడికల్ దుకాణాలు డ్రగ్స్ అండ్ కాస్మోటిక్స్ చట్టం నిబంధనలను ఉల్లంఘించినట్లు గుర్తించి వారిపై చర్యలు చేపట్టారు.




వివరాలలోకి వెళితే బుధవారం మత్తు మందుల నివారణలో భాగంగా నూనెపల్లిలోని వైష్ణవి మెడికల్ షాప్ పై స్టింగ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ స్టింగ్ ఆపరేషన్‌లో వైష్ణవిమెడికల్ షాప్ యజమాని ప్రొప్రైటర్ జె శ్రీనివాసరావు డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలు అమ్ముతూ అడ్డంగా బుక్కయ్యారు. అధికారులు సుమారు 50 వేల రూపాయల మందులు సీజ్ చేశారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మత్తు మందులు యాంటీబయాటిక్స్ అమ్మితే చర్యలు కఠినంగా ఉంటాయని మెడికల్ షాపుల యజమానులను డ్రగ్స్ ఇన్‌స్పెక్టర్ దాదా ఖలందర్ హెచ్చరించారు.ఈ దాడిలో వి ఆర్ ఓ సల్మాన్ ఫార్మసిస్ట్ లక్ష్మీ నారాయణ ఈగల్ టీం పాల్గొన్నారు.

# నిరుపేద బాలికలకు వరం కేజీబీవీ పాఠశాలలు

**ఈనెల 11వరకు ధరఖాస్తుల స్వీకరణ**

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో నిరుపేద కుంటుబాలలో వ్యవసాయ పనులు చేసే బాలికలకు, డ్రాఫ్ అవుట్, అనాధ బాలికల చదువుకు కస్తూరిబా , గాంధీ పాఠశాల విద్యలయాలు బాసటగా నిలుస్తున్నాయి. కర్నూలు జిల్లాలో మండలానికి ఒక స్కూల్ చొప్పున 26 పాఠశాలలు ఉన్నాయి. ఈ పాఠశాలలో ఉచిత విద్యతో పాటు బోజన వసతి కూడా ఉంటుంది. 2025-26 విద్యాసంవత్సరం కు కేజీబీవీలో 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశంకు ప్రభుత్వం నోటిఫికేషన్ను విడుదల చేసింది. ఇందకుసంబందించిన ధరఖాసు లో ఆన్లైన్లో స్వీకరిస్తారు. మార్చి 22 నుంచి ఏప్రిల్ 11 వరకు గడువును ప్రభుత్వం విధించింది. అర్హులైన బాలికలు ఆరవతరగతి, ఇంటర్మీడియట్లో సీట్లో పొందవచ్చును.

**గోనెగండ్ల మండలంలో:**

గోనెగండ్ల మండలంలోని కేజీబీవీ పాఠశాలలో తరగతికి 40 మంది విద్యార్థుల చొప్పున సీట్లు ఉన్నాయి. సీట్ల భర్తీ నిబంధనల ప్రకారం కేటాయిస్తా రు.ప్రస్తుతం ఆరవ తరగతి, ఇంటర్ మీడి యట్ సీట్లను భర్తీ చేస్తారు.

**విద్యతో పాటు వృతి విద్యాకోర్సులు కూడా:**

కేజీబీవీలో చేరిన విద్యార్థులకు ఉచితంగా బోధన, పాఠ్యపుస్తకాలు, యూనిఫాం, అందిస్తారు. మెరుగైన సదుపాయాలు ఉంటాయి. వృతి విద్యలో శిక్షణ ఇస్తారు. చదువుతో పాటు టైలరింగ్, ఎంబ్రాయిడరింగ్, నృత్యం, సంగీతం, వంటివాటిని నేర్పిస్తారు. తరగతి గదులలో ఎల్సీడీ ప్రొజెక్టర్లు డీవీడీ ప్లేయర్లు, ద్వార బోధన ఉంటుంది.

# మండల ప్రతేకధికారిగా రంగనాథ్ రావు

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలప్రతేకధికారిగారంగనాథ్ రావు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం నందు మండల అధికారులతో ప్రతేక సమావేశం నిర్వహించారు. మండలం లో ప్రభుత్వ పథకాలు, సర్వేలు, వేస విలో తగ్రునీటికి ముందస్తు చర్యలు, పచ్చదనం, పరిశుభ్రత, గ్రామాల అభి వృద్ధి తదితర అంశాలపై అరా తీశారు. మండలంలో ప్రతి ఒక్కరు బాధ్యతయుతంగా ప్రజలకు అందుబాటులో వుంటు విధులు నిర్వహించాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీఓ రాణెమ్మ, ఈఓఆర్డీ ఈశ్వరయ్య స్వామి, ఎస్ఓ.శ్రీనివాసులు, ఆయా గ్రామ సచి వాలయ పంచాయతి సెక్రటరిలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న నూతన మండల ప్రతేక అధికారి రంగనాథ్ రావు

# పౌష్టికాహార వక్షోత్సవంపై అవగాహన

**అవుకుమేజర్,న్యూస్:** అవుకు మండలం రామాపురం గ్రామంలోని 2వ అంగన్‌వాడి కేంద్రంలో గర్భవతులకు మొదటి 1000 రోజుల సంరక్షణపై అవగాహన కల్పిస్తూ పోషణ టేకర్ యాప్‌లో గర్భవతి తానే నమోదు చేసుకునేలా అవగాహన కల్పించడమైనది. కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ జి పావని, ఎ.ఎన్.ఎం వెంకటేశ్వరమ్మ, ఆషాలు, అంగన్‌వాడి కార్యకర్తలు రాజేశ్వరీ, సుధా, మాలతీలు పాల్గొన్నారు.



గర్భవతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

# నాటు సారాను నిర్మూలిద్దాం.. ఎక్సైజ్ ఎస్సై

**- నవోదయం2.0 పై గ్రామస్తులకు అవగాహన - సారా తో జీవితాలు నాశనం చేసుకోవద్దు**

**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** నాటు సారా పై ప్రజలకు అవగాహన కల్పించి రాష్ట్రంలో నాటుసారా నిర్మూలించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నవోదయం2.0 కార్యక్రమం చేపట్టినట్లు ఎక్సైజ్ ఎస్ఐ .భాష్యం శ్రీనివాసులు అన్నారు. బుధవారం మండల పరిధిలోని కోళ్ల బావా పురం గ్రామంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద నవోదయం 2.0 నాటు సారా దుష్ప్రభావం పై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాటుసారా తయారు చేయడం, రవాణా చేయడం, అమ్మడం వలన చట్టపరంగా తీసుకునే చర్యలు, నాటుసారా సేవించడం వలన కలిగే దుష్ఫలితాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ప్రొహిబిషన్ సిబ్బంది శంకర్ నాయక్, శివన్న, సుధీర్ కుమార్ , రమీజాబీ, మహిళా పోలీస్ , ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.




# హైస్కూల్‌గా అప్గ్రేడ్ చేయండి

**-విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయ సంఘాల డిమాండ్**



**కర్నూలు స్పోర్ట్స్ మేజర్ న్యూస్ :** కర్నూలు నగరపాలక సంస్థ పరిధిలోని ఉన్న మున్సి పల్ కార్పొరేషన్ ప్రాథమికోన్నత పాఠశాల లో (బిక్యాంపు) 371 మంది విద్యార్థులు 1 నుండి 8 వతరగతి వరకు చదువుతున్నా రు.6నుండి8వరకు150మంది విద్యార్థులు చదువుతున్నారు. క్లస్టర్ల విభజన పునర్వ్య వస్థీకరణ కార్యక్రమంలో భాగంగా పాఠశా లకు సమీపంలో రెండు ఉన్నత పాఠశాలలు ఉన్న కారణంగా అప్పర్ ప్రైమరీ పాఠశాలను డీగ్రేడ్ చేయుటకు విద్యాశాఖ అధికారులు పథకం ప్రారంభించారు.ఈ విషయాన్ని తెలుసు కున్న పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులు,ఎస్.ఎం.సి సభ్యులు తమ పాఠశాలను ఉన్నత పాఠశాలగా మార్పు చేయాలని తీర్మానం చేశారు.ఈ సందర్భంగా బుధవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితను కలిసి పాఠశాలను డిగ్రేడ్ చేయకూడదని ఈ కాలనీలో ఎంతో మంది పేద విద్యార్థులు ఉన్నారని వారి కోసం ఉన్నత పాఠశాలగా మార్పు చేయాలని తల్లిదండ్రులు ఎస్.ఎం.సి సభ్యులు విన్నవించారు.అధిక పిల్లల సంఖ్య ఉన్న అప్పర్ ప్రైమ రీ పాఠశాలను హైస్కూల్ గా చేస్తామని చెప్తూనే మూడు కిలోమీటర్ల పరిధని చెప్తూ కుదిం పు చేసే ప్రక్రియను ఆపాలని వారు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందించారు.ఈసమస్యపై వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ఉన్నతాధికారుల దృష్టికి,విద్యాశాఖ అధికారులు దృష్టికి తీసుకెళ్లి ఆపాఠశాలను యధావిధిగా కొనసాగిస్తానని యూ.పి. స్కూల్‌ను హైస్కూల్‌గా మార్పు చేస్తానని తల్లిదండ్రులకు ఉపాధ్యాయ సంఘాల నాయకులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు టి.వెంకటరెడ్డి, ఈ.రాముడు, ముదస్సిర్ అహ్మద్ అబ్దుల్ గఫార్ ప్రధానోపాధ్యాయులు ఎస్.మాబు హుస్సేన్, విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్.ఎం.సి సభ్యులు రెష్మిన్ తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ బోర్డును కాపాడండి.. రాజ్యాంగాన్ని రక్షించండి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** స్థానిక నూర్‌బాషా సంఘం షాదీఖానాలో ముస్లీం జెఏసి ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డును కాపాడండి రాజ్యాంగాన్ని రక్షించండి అనే నినాదంతో రౌండ్ టేబుల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ కుమార్, ఏపీసిసి జనరల్ సెక్రటరీ మోహన్ రావు, సిపిఐ జిల్లా కార్యదర్శి రంగనాయుడు, తదితరులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుతో ముస్లీంలు సంతోషంగా లేరని అన్నారు. ముస్లీంలకు చెందిన హక్కులను కార్పోరేట్ సంస్థలకు కట్టబెట్టడానికి ఇదంతా చేస్తుందని ఆరోపించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాసేలా ఉందని వెంటనే బిల్లును ఉపసంహరించుకోవాలని తెలిపారు. ప్రజలందరూ ఒక్కటై పాత బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు జరుపుకోవడం ద్వారా న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ముస్లీం సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# గుడిపాడు లో ఎద్దుల బండ లాగు పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే దస్తగిరి

**గూడూరు మేజర్ న్యూస్ :** 'గుడిపాడు గ్రామంలో శ్రీ అప్పాలు రెడ్డి తాత జాతర ఉత్సవాలను పరిష్కరించుకొని గ్రామ పెద్దలు చేపట్టిన ఎద్దుల బండలాగు పోటీలను బుధవారం కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రారంభించారు. ముందుగా స్థానిక మారెమ్మ దేవాలయంలో ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి పూజ కాక్రమాలను నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి శ్రీ అప్పాలు రెడ్డి తాత దేవాలయానికి చేరుకున్నారు. అనంతరం ఎద్దుల బండ లాగు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి సీనియర్ నాయకులు ఎదురూరు విష్ణువర్ధన్ రెడ్డి సహకారంతో స్థానిక టిడిపి నాయకులు మహేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎద్దుల బండ లాగు పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ ప్రజలందరూ ఐక్యమత్యంతో జాతర ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ చంద్రారెడ్డి, ఆర్ సుదర్శన్ రెడ్డి, ఆర్ వంశీకృష్ణ రెడ్డి ఆది కేశవరెడ్డి, కరెంటు పెద్దయ్య, రాఘవ రెడ్డి, ఎర్రమల, లింగన్న, చంటి, కేశన్న, తదితరులు పాల్గొన్నారు.



గుడిపాడు లో ఎద్దుల బండ లాగు పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

# మైనార్టీలను అణిచివేసేందుకు వక్ఫ్ సవరణ




**ఆదోని, మేజర్‌న్యూస్ :** దేశంలో ముస్లీంలను అణిచివేసేందుకే బిజెపి కూటమి వక్ఫ్ సవరణ బిల్లును ఆమోదించిందని, దీంతో దేశంలో ముస్లీం సమాజానికి నష్టం కలిగేవిధంగా ఉందని సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు అజయ్ బాబు పేర్కొన్నారు. బుధవారం స్థానిక నిజాముద్దీన్ కాలనీ యందు సీపీఐ ఆధ్వర్యంలో మతోన్మాద విధానాలను వ్యతిరేకిస్తూ,భారత రాజ్యాంగ పరీరక్షణకై పోరాడుదామంటూ కాలనీలలో ప్రచార ఆందోళన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సుదర్శన్, జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్‌బాబు, మండల కార్యదర్శి కల్లుబావి రాజులు మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని కూడ మారుస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు గుణపాఠం చెప్పే సమయం ఆసన్నమైందని, మార్చి 23న భగత్‌సింగ్, రాజుగురు, సుకుదేవ్‌ల వర్ధంతి పురస్కరించుకొని వారి స్ఫూర్తితో ఈనెల 14న అంబేద్కర్ జయంతి రోజు ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయుసీ జిల్లా సమితి సభ్యులు శేక్షావలి, సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి లక్ష్మీ నారాయణ, సీపీఐ నాయకులు మెకానిక్ వలి, మన్సూర్, ఈరప్ప, మహమ్మద్, తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదగాలి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదగాలని డిఆర్‌డిఏ పిడి రమణారెడ్డి అన్నారు. బుధవారం చిన్నటేకూరు గ్రామంలో పొదుపు మహిళలకు ప్రభుత్వం ఈ ఆర్థిక సంవత్సరంలో మహిళలకు జీవనోపాధుల కొరకు ఆర్థికంగా ఎంత అవసరం అనేదానిమీద సర్వే ఎన్యూమారేటర్స్ ఏ విధంగా చేస్తున్నారు అని మహిళలను పిడి రమణారెడ్డి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా కోఆర్డినేటర్ రెహమాన్, డిపిఎం హజరత్, ఫైనాన్స్ నుండి నవీన్, పుష్పావతి, ఏపిఎం సిసి రాముడు, శారదా, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## కమ్యూనిస్టు నేత చంద్ర రాజేశ్వరరావుకు ఘన నివాళి



చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న దృశ్యం

**ఎమ్మిగనూరు అర్బన్, మేజర్ న్యూస్:** అలుపెరుగని పోరాట యోధుడు, ప్రముఖ కమ్యూనిస్ట్ నేత చంద్ర రాజేశ్వరరావు 31వ వర్ధంతిని బుధవారం ఎమ్మిగనూరు పట్టణం లోని సీపీఐ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ పార్టీ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య చంద్ర రాజేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం తుది వరకు పోరాడిన యోధుడు చంద్ర రాజేశ్వరరావు అని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న, సీపీఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైరాపురం సర్పంచ్ పనిభూషణ్ రెడ్డి అనారోగ్యంతో మృతి


పనిభూషణ్ రెడ్డి ఫైల్ ఫోటో

**మిడుతూర్, మేజర్ న్యూస్ :** మిడుతూరు మండలం బైరాపురం సర్పంచ్ పనిభూషణ్‌రెడ్డిబుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతి చెందాడు బంధువులు చెప్పిన వివరాల మేరకు హైదరాబాదులోని ఒక ప్రైవేట్ ఆస్పత్రిలో కాలేయ వ్యాధి తోబాధపడుతూ బుధవారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు మృతి చెందినట్లు బంధువులు తెలిపారు అతనికి భార్య ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు అతను సర్పంచ్ గా వైసిపి పార్టీకి తరపున పోటీ చేసి గెలుపొందాడు. అతను సిద్ధార్థ రెడ్డి ముఖ్య అనుచరునిగా వైసీపీ పార్టీలోనే కొనసాగాడు .సర్వసభ్య సమావేశంలో ప్రజా సమస్యలపై పోరాడే వాడని వైసీపీ నాయకులు గుర్తు చేసుకున్నారు. అతని మృతి పట్ల వైసిపి నాయకులు కార్యకర్తలు పలువురు సంతాపం తెలిపారు.

## ప్రతి విద్యార్థికి కిట్స్ అందజేస్తాం

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** వచ్చే విద్యాసంవత్సరంలో పాఠశాలలు పునఃప్రారంభమయిన వెంటనే ప్రతి విద్యార్థికి సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి కిట్ లను అందజేస్తామని సమగ్ర శిక్ష రాష్ట్ర పరిశీలకురాలు మాధురి అన్నారు. బుధవారం ఆమె గోనెగండ్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని గదులను పరిశీలించారు. కిట్ లను ఎక్కడ నిలువ చేస్తే భద్రంగా ఉంటాయో రూములను స్థానిక విద్యాశాఖ అధికారులతో కలసి పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఒక విద్యార్థికి రవాణా, ప్యాకింగ్ నిమిత్తంరూ.11 ఇస్తున్నామని తెలిపారు. గోనెగండ్ల మండలంలో ఎంత మంది విద్యార్థులు ఉన్నారు.అని అడిగి తెలుసుకున్నారు. సమగ్ర శిక్ష కమ్యూనిటీ మెబిలైజింగ్ ఆఫీసర్ తోట శివశంకర్, ఎంఈవోలు నీలంత, రామాంజినేయులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నాటు సారా తయారు చేస్తే కఠిన చర్యలు

-:కోళ్ల బావాపురం లో బెల్లం ఊట ధ్వంసం-: ఎక్సైజ్ ఎస్ఐ.. భాష్యం శ్రీనివాసులు



**నందికొట్కూరు రూరల్ మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంతాల్లో నాటు సారా తయారు చేసిన విక్రయించిన అటువంటి వారిపై కఠిన చర్యలు తప్పవని నందికొట్కూరు ఎక్సైజ్ ఎస్సై భాష్యం శ్రీనివాసులు హెచ్చరించారు. బుధవారం నంద్యాల జిల్లా ఎక్సైజ్ అధికారి ఎస్. రవికుమార్ ఆదేశాల మేరకు నందికొట్కూరు మండల పరిధిలోని కోళ్లబావాపురం గ్రామ సమీపం అటవీ ప్రాంతంలో 550 లీటర్లు నాటు సారా తయారీకి సిద్ధం చేసిన బెల్లం ఊటను ధ్వంసం చేయడం జరిగిందని ఆయన తెలిపారు. నందికొట్కూరు ప్రొహిబిషన్ సిబ్బంది శంకర్ నాయక్ ,శివన్న, సుధీర్ కుమార్, రమీజాబి తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలను తక్షణమే జమ చేయాలి

**ఆదోని రూరల్, మేజర్ న్యూస్ :** ఉపాధి కూలీలకు ఏడు వారాల పెండింగ్ వేతనాలను తక్షణమే చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు పేర్కొన్నారు. బుధవారం ఆరేకల్లు గ్రామంలో సుమారు 200మంది కూలీలు ఉపాధి పనులకు వెళ్తున్నారు. మంచినీటి వసతి లేదు. నీడకొరకు టె ంట్లు ఏర్పాట్లు లేవు, మజ్జిగ పంపిణీ చేయడం లేదని, గడ్డపార్లు, చెలికలు, తదితర ముదిసరుకులు కూలీలకు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా కనీసం వేతనం రూ.307లు కంటే తక్కువ కాకుండా వేతనం అందేవిధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 15రోజులకోసారి వేతనాలను చెల్లించాలని, మౌళిక వసతులు కల్పించాలని, ఉపాధి కూలీల సమస్యలపై ప్రజాప్రతినిధులు స్పందించాలని, లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## హెబ్బటంలో ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ జయంతి

**హొళగుంద,మేజర్‌న్యూస్ః**

హొళగుంద మండలం హెబ్బటం గ్రామంలో బుధవారం ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ 105 జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా వక్తులు మాట్లాడుతు ఆయన పేద ప్రజలను ఆదుకుంటు ఎన్నో సేవలను చేశారని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో సిడిసి మెంబర్ పక్కిరప్ప,గర్జప్ప,భాదర్,ఎస్వి నర్సప్ప,తిమ్మమప్ప,లక్ష్మ ప్ప పాల్గొన్నారు.

## శ్రీ కోదండరామస్వామి కల్యాణమహొత్సవంలో భాగంగా బండపందెము పోటీలు


బండలాగూ పోటీలలో విజేతలు జభుమతులు అందుకుంటున్న దృశ్యం


హనుమాన్ మోటార్స్ జనరల్ మేనేజర్ వెంకటసుబ్బయ్య

**దొర్నిపాడు,మేజర్‌న్యూస్ :** మండలపరిధిలోని రామచంద్రపురం గ్రామంలోశ్రీరామనవమి పండుగ, శ్రీ కోదండరామస్వామి కల్యాణ మహొత్సవం వేడుకల సందర్భంగా గ్రామ కమిటీ సభ్యులు ముప్పాళ్ల వెంకటరావు, గడ్డం నరసింహ, కునాటి శ్రీనివాసులు, బత్తిని వెంకటేశ్వర్లు, చల్లా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో బుధవారం వృషభ రాజముల బండలాగూ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో మొత్తం 13,జతల వృషభ రాజములు పాల్గొననడం జరిగింది ఈ బండలాగూ పోటీలలో మొదటి బహుమతి విజేత వీరబ్రహ్మం నాయుడు, కోస్సురు, రెండవ బహుమతి శ్రీవాసరావు తెంపల్లి కృష్ణ జిల్లా,మూడవ బహుమతి రవిశంకర్ రెడ్డి ఉప్పమాగుళూరు బాపట్ల జిల్లా, నాల్గవ బహుమతి వెంకట హారిక కొత్తపల్లె నంద్యాల జిల్లా, నఐదవ బహుమతి గోపాలకృష్ణ దువ్వూరు రఫీ కుమ్మరికొట్టాల కడప, ఆరవ బహుమతి మల్లేశ్వరి మద్రివేముల ప్రకాశం జిల్లా, ఏడవ బహుమతి చాగంటి నాగ మల్లికార్జున రెడ్డి ఏ కోడూరు బండిఆత్మకూర్, ఎనిమిదవ బహుమతి పెద్దసభరయ్య వణికిందిన్నె నంద్యాల జిల్లా జతల వృషభ రాజములు బహుమతులు గెలుపొందినట్లు వారు తెలిపారు ఈ పోటీలకు బహుమతులు ఇచ్చి ప్రోత్స హించిన దాతలు 1,బహుమతి 60, 000/వేలు బొబ్బురి వెంకటస్వామి (డిసిచైర్మన్ ),2వ బహుమతి. 50, 000/వేలు గడ్డం సుబ్బారావు, సామ్రా జ్యం, 3వ బహుమతి 40.000/వేలు కునాటి కీశే "కునాటి విరస్వామి, తులషమ్మ కునాటి బ్రదర్స్ 4వ బహు మతి 30.000/వేలు గడ్డిపాటి శివ భగవంతరావు, 5వ బహుమతి 20. 000/వేలు కీ శే సామినేని వెంకటేశ్వర్లు. గోవిందమ్మ, 6వ బహుమతి 10.000/వేలు పామిడి నాగేశ్వరావు. చిన్నమ్మ, 7వ బహుమతి 7500/కీ శే బద్దల తిరుపాల్ విజయలక్ష్మి 8వ బహుమతి 5116/వేలు కందిమల్ల రంగారావు రత్నమ్మ లు అందించినట్లు వారు తెలిపారు వారందరికీ కమిటీ తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు మరియు గ్రామ ప్రజలకు ఈ పోటీలలో పాల్గొన్న వృషభ రాజముల జట్టులవారికిఈ పోటీలు విజయవంతం చేసినందుకు ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపినట్లు వారు అన్నారు అనంతరం పోటీలలో ఓడిన 5జతల వృషభ రాజముల కు ఒక్కరికి రూ 3000/చొప్పున హనుమాన్ మోటార్స్, హార్వెస్టర్స్ వారి ఆధ్వర్యంలో జనరల్ మేనేజర్ వెంకటసుబ్బయ్య బహుమతులు ప్రదానం చేశారు.కమిటీ సభ్యులు కొనాటి శ్రీనివాసరావు, ముప్పాళ్ల వెంకటరావు, గడ్డం నరసింహ, చల్లా శ్రీనివాసరెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు. యాంకర్ సురేష్ హుసేనాపురం గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పనులు చేయకుంటే సహించేది లేదు ..ఎమ్మెల్యే జయసూర్య



**పాములపాడు,మేజర్ న్యూస్ :** అధికారులు పనులు చేయకుండా ప్రభుత్వ కార్యాలయంలో చుట్టూ ప్రజలను తిప్పుకుంటే సహించేది లేదని ఎమ్మెల్యే గిత్త జయ సూర్య అన్నారు గురువారం మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కారిక వేదిక తహసిల్దార్ సుభద్రమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన వినతులను స్వీకరించారు ఆయా గ్రామాల నుండి వచ్చిన టిడిపి నాయకులు కార్యకర్తలు అధికారులు పనిచేయడం లేదని వైసిపి నాయకులకే పనులు చేస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యుత్ శాఖ ఏఈ పంచాయతీరాజ్ ఏఈ సరిగ్గా పని చేయడం లేదని వీరిని త్వరలోనే మార్పులు చేపడతామని ఎమ్మెల్యేతెలిపారు. మండలంలో ఎక్కువగా భూ సమస్యలు ఉన్నాయని ఎమ్మెల్యేకి వినతులు అందాయి రెవెన్యూ అధికారులు గత ప్రభుత్వంలో రీసర్వే పేరుతో దాదాపు5,000 ఎకరాలు సమస్యల్లో ఉందని అధికారులు నిర్లక్ష్యం విడి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.మండలంలో కరెంటు పోల్స్ అందుబాటులో ఉన్నాయి అవసరం ఉన్నవారు విద్యుత్ శాఖ అధికారులను సంప్రదించాలని అన్నారు.

## ఐరన్బండలో వైభవంగా సుంకులాపరమేశ్వరీ, మారెంబామ్మ దేవర


పూజలు అందుకుంటున్న సుంకులాపరమేశ్వరిదేవి

**గోనెగండ్ల,మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఐరన్బండ గ్రామంలో సుంకులాపరమేశ్వరి, మారెంబామ్మ దేవర మహొత్సవంను భక్తులు, గ్రామపెద్దలు భక్తి శ్రద్ధలతో వైభవంగా చేపట్టారు. ఈ కార్యక్రమం బుధవారం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి భక్తులు భక్తిశ్రద్ధలతో మేళతాళలతో దేవాలయం కు వెళ్లి బోనాలను సమర్పించారు. అంతకు ముందు తెల్లవారుజామున అమ్మవారికి పోతుబలి సమర్పించారు. ఈ దేవర మహొత్సవంకు ఐరన్బండ, ఎన్నెకండ్ల గ్రామస్థులే కాక కర్నూలు, బళ్లారి, మహబుబ్నగర్, ఆదోని ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు హజరయ్యారు. మండలంకు చెందిన పలు పార్టీల రాజకీయ నాయ కులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఏడాది వర్షాలు సకాలంలో కురిసి ప్రజలు సఖంగా ఉండాలని కోరారు. మధ్యహ్నం అన్నసంతర్పణ కార్యక్రమం దేవాలయాల దగ్గర భక్తులు చేపట్టారు. సాయంత్రం భజన కార్యక్రమం చేపట్టారు. దేవరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు గట్టి బందోబస్తు నిర్వహించారు.


అమ్మవారికి బోనాలు సమర్పించేందుకు మేళతాళలతో వెలుతున్న భక్తులు

## ఘనంగా అన్యువల్ డే వేడుకలు

**కొలిమిగుండ్లమేజర్,న్యూస్ః** కొలిమిగుండ్ల మండలం తోల్ల మడుగు పాఠశాలలో అన్యువల్ డే వేడుకలు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రాజేశ్వరీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అలాగే పాఠశాలలో నాడు – నేడు అభివృద్ధి పనులు జరగడం జరిగింది మరియు పెన్నా సిమెంట్ ఆధ్వర్యంలో టాయిలెట్ పునరుద్ధరణ కార్యక్రమాలు అలాగే పెయింటింగ్ వర్కులు జరగడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మండలి విద్యాధికారులు వి. రాజయ్య మరియు అబ్దుల్ కలాం పాల్గొన్నారు. అలాగే మండలంలోని ప్రవేటు పాఠశాలలు అయిన లిటిల్ ఫ్లవర్స్ స్కూల్ యాజమాన్యం గ్రాడ్యుయేషన్ డే నిర్వహించడం జరిగింది. ఈ గ్రాడ్యుయేషన్ డేలో మండల విద్యాధికారులు అబ్దుల్ కలాం మరియు రాజయ్య పాల్గొని ప్రవేటు పాఠశాలలైన విద్యార్థులకు చదువు చెప్పడంలోను వారిని ప్రోత్సహించడంలోనూ లిటిల్ ఫ్లవర్ స్కూల్ యాజమాన్యం ముందుంటుందని వారిని అభినందించడం జరిగింది. అలాగే పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో కూడా మంచి ఫలితాలను రాబడుతున్నారని ముఖ్యంగా క్రమశిక్షణ గురించి విద్యార్థులకు నేర్పుతూ సాంస్కృతిక కార్యక్రమాలలో మంచి మెలకువలు నేర్పుతున్నారని ఈ సందర్భంగా అక్కడి ఉపాధ్యాయ బృందాలను ప్రశంసించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపల్ విమల వారి ఉపాధ్యాయ బృందము పాల్గొనడం జరిగింది.



# న్యాయశాఖ మంత్రి ఫరూక్‌ను పరామర్శించిన మంత్రి నిమ్మల



మంత్రి ఫరూక్‌ను పరామర్శిస్తున్న మంత్రి నిమ్మలనాయుడు

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్** :నంద్యాల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంత్రి ఫరూక్‌ను రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మలనాయుడు బుధవారం పరామర్శించారు. ఈసందర్భంగా నిమ్మల మాట్లాడుతూ నీతి, నిజాయితీ, నిబద్ధత విలువలున్న నాయకుడు మంత్రి ఫరూక్ అని కితాబునిచ్చారు. వక్ఫ్‌బిల్లు విషయంలో జగన్ ఆడిన డబుల్ గేమ్ అందరమూ చూశామని జగన్‌మోహన్‌రెడ్డి రాజకీయం అంతా మోసం దగానే అన్నారు. ఎన్‌టిఆర్ నుంచి చంద్రబాబు వరకు అందరూ ఇరిగేషన్‌కు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, జగన్ ఇరిగేషన్ వ్యవస్థను నాశనం చేశాడన్నారు. ఒక్క ఇరిగేషన్ శాఖలో 18వేల బిల్లులు బకాయిలు పెట్టాడన్నారు. అధికారం ఉన్నప్పుడు అడుగడుగునా 144సెక్షన్, పరదాలు వంటి ఆంక్షలు, ప్రతిపక్షానికి కూడా పనికిరావని ప్రజలే హోదా ఇవ్వకపోతే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని అడుగుతున్నాడన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినా జగన్‌కు ఇంకా బుద్ధి రాలేదని అధికారులను బట్టలూడదీస్తానని చెప్పడం దురదృష్టకరమన్నారు జగన్ తరహాలోనే వైసీపీ నాయకులు కూడా మాట్లాడుతున్నారని తెలిపారు. అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర , చంద్రబాబు ఇలా మా నాయకులపై కేసులు పెట్టి ఎలా వేధించారో ప్రజలు మరిచిపోలేదన్నారు. నంద్యాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని నంద్యాలలో సాగునీటికి ఇబ్బంది లేకుండా ముచ్చుమర్రి, హంద్రీనీవా నుంచి నీరు అందిస్తున్నామన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి అందుబాటులో ఉంటా..

■ ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి

**డోన్, మేజర్‌న్యూస్‌:** డోన్ నియోజకవర్గంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి నేను అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఏ సమస్య వచ్చినా నేరుగా తనను వచ్చి కలవచ్చని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ నందు బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వారి సమస్యలను వినతిపత్రాల రూపంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డికి అందించారు. ముఖ్యంగా నీటి సరఫరా, రహదారులు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి సమస్యలపై ప్రజలు వినతిపత్రాలను ఎమ్మెల్యే కోట్ల అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోట్ల మాట్లాడుతూ ప్రజా సమస్యలు నేరుగా తెలిపేందుకు ఇలాంటి వేదికలు ఉపయోగపడుతాయని, ప్రజలు ఏక్షణంలోనైనా, ఏ సమయంలోనైనా మీ సమస్యలను తనకు నేరుగా తెలియజేయవచ్చని, ఆయా శాఖల అధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.



వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే కోట్ల

# మంతెన వెంకటరామరాజు సేవలు మరువలేనివి

– అనారోగ్యంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారికి ఆర్థిక సహాయం




చెక్కులను అందజేస్తున్న బి.సి ఇందిరమ్మ

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** పేద ప్రజలకు సేవ చేయడం కోసం బి.సి దంపతుల కుటుంబం ముందుంటుందని టంగుటూరు శీనయ్య తెలిపారు. వసుధా ఫౌండేషన్ ఛైర్మెన్ మంతెన వెంకటరామరాజు సేవలు మరువలేనివని బనగానపల్లె నియోజకవర్గంలో అనారోగ్యానికి గురైన వివిధ రకాల రోగాలతో ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటి దగ్గర ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక సహాయం అందించడం హర్షించదగ్గ విషయమని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి సతీమణి బి.సి ఇందిరమ్మ తెలిపారు. బుధవారంనాడు పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ వాణిజ్య విభాగాల నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య ఆధ్వర్యంలో బి.సి ఇందిరమ్మ 11మందికి 1లక్ష రూపాయలు విలువ చేసే చెక్కులను అందజేశారు. మంతెన వెంకటరామరాజు చేస్తున్న సేవలు చాలా గొప్పవని బి.సి ఇందిరమ్మ అన్నారు. రాబోయే కాలంలో ఎన్నో సేవా కార్యక్రమాలు అందించాలని గతంలో కూడా పేద విద్యార్థులకు ఉపకార వేతనాలు, కరోనా కష్టకాలంలో ఆర్థిక సహకారం అందించడం జరిగిందని ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న టంగుటూరు శీనయ్య, పెండేకంటి రమన్ కుమార్‌కు ప్రత్యేక ధన్యవాదాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగేందర్ రెడ్డి, టీచర్ నాగరాజు, బత్తుల భాస్కర్ రెడ్డి, యాగంటిపల్లె ఉప సర్పంచ్ బండి మౌళీశ్వర్ రెడ్డి, కటికవానికుంట బాలరాజు, బండి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహ రహిత సమాజాన్ని నిర్మిద్దాం – ఆర్డీఓ

– బాల్యవివాహాల నిర్మూలన ప్రతి ఒక్కరి బాధ్యత కావాలి

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్:** బాల్య వివాహాలను ప్రోత్సహించిన, చేసినా చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని, బాల్యవివాహాలను నిర్మూలించడం ప్రతి ఒక్కరి బాధ్యత కావాలని రెవెన్యూ డివిజనల్ అధికారి డి. నాగజ్యోతి అన్నారు. బుధవారం స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో డివిజన్ స్థాయి పలు శాఖల అధికారులతో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు ఉండాలని అలోపు వివాహం చేస్తే అది బాల్యవివాహం అవుతుందన్నారు బాల్యవివాహాలు చేయడం ద్వారా ఆడపిల్లలకు గర్భాశయంలో సమస్యలు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. గ్రామాల్లో నిరక్షరాస్యులైన , 8 నుంచి 10వ తరగతి చదువుతున్న ఆడపిల్లల తల్లిదండ్రులకు బాల్యవివాహాల వల్ల కలిగే నష్టాల గురించి , బాల్యవివాహాలు చట్టరీత్యా నేరమనే విషయాన్ని వివరించాలన్నారు. ప్రధానంగా గ్రామస్థాయిలో మహిళ పోలీసులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఓలు, అంగన్‌వాడీ, ఆశావర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు , వివిధ శాఖలకు చెందిన అధికారులు బాల్యవివాహాలపై గ్రామాల్లో అవగాహన కల్పించి బాల్యవివాహ రహిత గ్రామాన్ని, సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. బాల్య వివాహాలు చేసినా, ప్రోత్సహించిన చట్టపరంగా శిక్షార్హులని, లక్షరూపాయలు జరిమానతో పాటు రెండు సంవత్సరాలు జైలు ఉంటుందన్నారు. ప్రతి గ్రామం, వార్డులో చైల్డ్ వెల్ఫేర్ అండ్ ప్రొటెక్షన్ కమిటీతో ప్రతి నెల మొదటి, మూడవ శుక్రవారాలలో సమావేశం కావాలన్నారు. ఎక్కడైన పసి పిల్లలను పడేసినట్లు తెలిస్తే ఐసిడిఎస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ కోటేశ్వరి, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ, అన్ని మండలాల ఎంపిడిఓలు, తహశీల్దార్లు, మెడికల్ ఆఫీసర్లు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, సిఐ, ఎస్ఐ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీఓ నాగజ్యోతి

# మే 16న వివాహం చేసుకోదలచిన వారికి ఆర్థిక సహాయం

– రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్




మాట్లాడుతున్న రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్

**కర్నూలు, మేజర్‌న్యూస్ :** తన జన్మదినం పురస్కరించుకుని మే 16వ తేదీన వివాహం చేసుకునే జంటలకు రూ.80 వేలు ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ అన్నారు. వివాహ పారితోషకం అందుకునే వారి కొరకు అప్లికేషన్లను అందుబాటులో ఉంచిన కార్యాలయాన్ని మౌర్య ఇన్ నందు టీజీ వెంకటేష్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన జన్మదినం సందర్భంగా గత 30 సంవత్సరాలుగా సామూహిక వివాహాలు నిర్వహిస్తూ వస్తున్నామని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఈ కార్యక్రమం కొనసాగిస్తామన్నారు. వివాహం చేసుకునే వధూవరులలో ఒకరు కర్నూలు నియోజకవర్గ పరిధిలో కానీ లేక పంచలింగాల, ఈ తాండ్రపాడు, గొందిపర్ల, పూలతోట, దేవమాడ, దొడ్డిపాడు గ్రామాలకు చెందిన వారై ఉండాలన్నారు. అన్ని కులాల వారు పారితోషకం పొందడానికి అర్హులేనని ఆయన తెలిపారు. పారితోషకానికి దరఖాస్తు చేసుకునే వారు తమకు ఎటువంటి దురలవాట్లు లేవని, భవిష్యత్తులో చెడు అలవాట్లకు బానిసలు కామని డిక్లరేషన్ ఇవ్వాల్సి ఉంటుందని టీజీ పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం వధూవరులు ఇరువురు మేజర్ అయ్యుండాలని వారికి నగదు పారితోషకంతో పాటు తాళిబొట్టు, కాలిమెట్టెలు, పట్టు వస్త్రాలు, అందచేస్తామని టీజీ వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాశెట్టి శ్రీనివాసులు, వాయునంగ్గ సుబ్బారావు, కె రామస్వామి, శ్రీకాంత్, బాలయ్య, పాల్‌రాజ్, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయం

:– పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి



ప్రజా వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** పాణ్యం నియోజకవర్గ అభివృద్ధే తమ ధ్యేయమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అన్నారు. బుధవారం మాదవినగర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు నిర్వహించిన గ్రీవెన్స్ కార్యక్రమంలో కల్లూరు అర్బన్ పరిధిలోని 16వార్డుల నుండి తరలివచ్చిన వివిధ వర్గాల ప్రజా సమస్యలపై వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎవరికి ఏ సమస్య వచ్చిన తన దృష్టికి తీసుకొస్తే సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లాల టిడిపి సీనియర్ నాయకులు నందికోట్కూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ గౌరు వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ జగన్‌ను వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలి : సోమిశెట్టి



మాట్లాడుతున్న సోమిశెట్టి వెంకటేశ్వర్లు

**కర్నూలు, మేజర్‌న్యూస్ ప్రతినిధి :** ఆర్థిక తీవ్రవాది వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని వెంటనే అరెస్టు చేసి జైలుకు పంపాలని కుడా ఛైర్మన్, తెదేపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ తండ్రి అధికారాన్ని అడ్డు పెట్టుకుని దారాపు రూ.44వేల కోట్ల ప్రజాధనాన్ని దోచేసి ప్రజలకు ద్రోహం చేసి 16 నెలలు జైలు జీవితం గడిపి బెయిల్‌పై బయట తిరుగుతన్న వైఎస్ జగన్ ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతూ ప్రజలను రెచ్చగొడుతూ చివరికి పోలీసుల బట్టలు ఊడదీస్తానని ప్రజలు, అధికారులను భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. ఆర్థిక నేరగాడైన వైఎస్ జగన్‌కు మంజూరు చేసిన బెయిల్‌ను తక్షణమే రద్దు చేసి తిరిగి కటకటాల వెనక్కు పంపాలని ఆయన డిమాండ్ చేశారు.